



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 13 జనవరి 2026 పేజీలు 13


# రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు

- పేదల, ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఉక్కుపాదం
- ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత భవనాలు
- ఐదేళ్లపాటు నిర్వహణ బాధ్యత బిల్డర్లదే
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 12)**: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ - సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మండలంలో ఎస్ఎస్ఆర్ బిల్డర్స్ నిర్మిస్తున్న సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సోమవారం మంత్రి శ్రీనివాస్ రెడ్డిమల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శాసన మండలి చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావు, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించడంతో పాటు పరిపాలనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యాధునిక సదుపాయాలు, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా నిర్మిస్తున్నామని వెల్లడించారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో, రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో, మూడో విడతలో నియోజకవర్గ కేంద్రాల్లో

మిగతా 2లో



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ ప్రతీక్ జైన్
- ప్రజావాణికి 54 ఫిర్యాదులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 12)**: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.
సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశం హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 54 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను సంబంధిత అధికారులు దరఖాస్తు లను పెండింగ్ లో ఉంచకుండా ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించెందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి,వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,డీఆర్‌డిఓ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 12)** : స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాల కోసం పనిచేయాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని సోమవారం చేవెళ్లలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహోనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. దేశ భవిష్యత్తులో యువత పాత్ర కీలకమన్నారు. స్వామి వివేకానంద ఆనాడే ఉక్కు నరాలు, ఇనుప కండరాలు, వజ్రసంకల్పం గల 100మంది యువకులను ఇస్తే దేశ చరిత్రనే మారుస్తామని అని చెప్పారని, ఇలాంటి మాటలు ఎన్నో చెప్తూ మన దేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు తెలియజేసిన ఘనత స్వామి వివేకానంద



అని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్,మాణిక్యరెడ్డి, నాయకులు శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పత్తి సత్యనారాయణ, విఠల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేష్, రవి, జయసింహారెడ్డి,ప్రకాష్, యాదయ్య, చందు తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం..

- మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం......
- రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.....
- శంకరపల్లి మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం కృషి.... ఎమ్మెల్యే కాలే యాదయ్య......
- 2.85 లక్షల పనులకు శంకుస్థాపన.....



**శంకర్పల్లి మేజర్ న్యూస్ (జనవరి 12)** రాష్ట్రంలో మున్సిపాలిటీ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం రోజున శంకర్పల్లి పట్టణ

మిగతా 2లో

# రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు






**మొదటిపేజీ తరువాయి...**

సమీకృత భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. తొలి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి భవనాలు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే గచ్చిబౌలిలోని తాలిమ్ భవనంలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిందని, జూన్ నాటికి ఆ భవనాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా బిల్డర్లతోనే ఈ సమీకృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంతేకాదు భవనాలను నిర్మించే సంస్థలే కనీసం ఐదేళ్లపాటు నిర్వహణ బాధ్యత కూడా వహించేలా నిబంధనలు పొందుపరిచామని స్పష్టం చేశారు. పెళ్లి రిజిస్ట్రేషన్‌కు వచ్చే నూతన దంపతులు, చిన్న పిల్లలతో వచ్చే తల్లులు, పేదలకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఈ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖను ఆదాయ వనరుగా కాకుండా సేవా కేంద్రంగా చూస్తోందని మంత్రి పేర్కొన్నారు. గత రెండేళ్లుగా కేవలం రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంచడమే లక్ష్యంగా కాకుండా పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పలు సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. పేదలకు గతంలో కేటాయించిన భూములతో పాటు ప్రభుత్వ భూములను కాపాడతామని, అక్రమాలకు పాల్పడేవారిపై ఉక్కుపాదంతో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకవేళ అసైన్డ్ భూములను ప్రభుత్వ అవసరాల కోసం తీసుకోవాల్సి వస్తే, తప్పనిసరిగా పరిహారం, ప్రత్యామ్నాయ స్థలం వంటి న్యాయమైన చర్యలు చేపడతామని వెల్లడించారు. త్వరలో జరగనున్న మేడారం జాతరను భారీ నిర్మాణాలతో ఆధునీకరించామని, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో స్టాంప్స్ - రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, డీఎస్ఆర్ నిర్మాణ సంస్థ అధినేత సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం..







**మొదటిపేజీ తరువాయి...**

కేంద్రంలోని 11వ వార్డులో, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తో కలిసి 2.85 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మున్సిపాలిటీలకు నిధులు లేక అభివృద్ధి కుంటుపడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మున్సిపాలిటీల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో రోడ్లు, అండర్ డ్రైనేజీలు, వీధి దీపాలు లాంటి అభివృద్ధి పనులకు ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీలతోపాటు గ్రామాలలో కూడా కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తూ, గ్రామాల అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడానికి కార్యాచరణ జరుగుతున్నాయని అన్నారు. సర్పంచుల ఎన్నికల్లో 90% కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గెలుపు పొందారని అన్నారు. త్వరలోనే 11,300 కోట్ల రూపాయలతో రోడ్ల భవన శాఖ నుండి హ్యాం పద్ధతిలో నేషనల్ హైవే రోడ్ల తో పాటు రాష్ట్రంలోని మిగతా రోడ్ ల కూడా పూర్తి చేస్తామని, చేవెళ్ల నియోజవర్గానికి కూడా 300 కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మిస్తామని అన్నారు. ఇప్పటికే చేవెళ్ల నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలు రోడ్ల గురించి ఇచ్చామని అన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా పేద ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. తనపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు అర్థం లేనిది అని అన్నారు. రాబోయే మున్సిపల్ మరియు జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో 90% కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజశేఖర్ రెడ్డి చేవెళ్ల నుండి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించే వారని, తాము కూడా మున్సిపల్ ఎన్నికల ప్రచారాలు చేవెళ్ల నుండే ప్రారంభిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ శంకర్పల్లి మున్సిపల్ లో 11వ వార్డులో యాక్సిస్ బ్యాంకు నుండి మంజుల పైప్ లైన్ రోడ్డు వరకు 1.10 లక్షలతో సిసి రోడ్డు, రెడ్డి కాలనీలో రూపాయలు 40 లక్షలతో సిసి రోడ్లు, మైనార్టీ కాలనీలో 50 లక్షలతో ఆర్సిసి పైప్ డ్రైన్, వీడియో జంక్షన్ డెవలప్మెంట్ కోసం 40 లక్షలు, మున్సిపల్ నుండి జెసిబి కోసం 45 లక్షలు అభివృద్ధి పనులు ప్రారంభించుకున్నామని అన్నారు. నగరాభివృద్ధి నిధులతో శంకర్పల్లి మున్సిపల్ లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ ఛైర్మన్ మోహన్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, మాజీ కౌన్సార్లు శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులకు తక్షణమే రుణమాఫీ చేయాలి

★ జిల్లా వ్యవసాయ అధికారికి వినతిపత్రం



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 12)॰ మేడ్చల్ మండలం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ఎక్కువ మంది ప్రజలు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్నారని రైతులు తెలిపారు. ఈ ప్రాంతాన్ని మున్సిపాలిటీగా ప్రకటించినప్పటికీ ప్రధాన వృత్తిగా వ్యవసాయమే కొనసాగుతున్నదని పేర్కొంటూ, అర్హులైన రైతులకు సకాలంలో రుణమాఫీ అమలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర కళ కి సోమవారం వినతిపత్రం సమర్పించారు.మేడ్చల్ మండలంలోని సహకార సంఘాలు, బ్యాంకుల పరిధిలో రుణమాఫీ అమలు తీరును రైతులు వివరించారు. పీఏసీఎస్ డబిల్‌పూర్ సొసైటీలో రుణమాఫీకి అర్హులైన రైతులు 668 మంది ఉండగా, 347 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని, ఇంకా 321 మందికి జరగలేదని తెలిపారు.పీఏసీఎస్ మేడ్చల్ సొసైటీలో అర్హులైన రైతులు 449 మంది కాగా, 351 మందికి రుణమాఫీ పూర్తయిందని, మిగతా 129 మంది రైతులకు ఇంకా రుణమాఫీ కావాల్సి ఉందన్నారు.ఎఫ్ఏసీఎస్ పూడూరు సొసైటీలో రుణమాఫీకి అర్హులైన రైతులు 650 మంది ఉండగా, 210 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని, ఇంకా 440 మంది రైతులకు రుణమాఫీ జరగాల్సి ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డబిల్‌పూర్ శాఖ పరిధిలో 400 మందికి పైగా రైతులకు రుణమాఫీ జరగాల్సి ఉందని తెలిపారు.రుణమాఫీ సకాలంలో అమలు కాకపోవడంతో బ్యాంకు ఖాతాలను హోల్డ్‌లో పెట్టడం జరుగుతోందని, రుణమాఫీ జరుగుతుందనే నమ్మకంతో రైతులు వడ్డీ మొత్తాన్ని సకాలంలో చెల్లించలేకపోతున్నారని, ఫలితంగా 7 శాతం వడ్డీ 11 శాతానికి పెరుగుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి రైతులను తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా సహకార సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ, అర్హులైన రైతులకు రుణమాఫీ చేయకపోతే రైతుల పక్షాన న్యాయపరంగా కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కొందరికి మాత్రమే రుణమాఫీ చేసి మరికొందరికి చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా ఈ సమస్యపై స్పందించి మిగిలిన రైతుల రుణమాఫీపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డబిల్‌పూర్ ఎస్సీ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, పీఏసీఎస్ మేడ్చల్ అధ్యక్షుడు రందీప్ రెడ్డి, ఎఫ్ఏసీఎస్ పూడూరు అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు మున్సిపాలిటీలో ఓటర్ల ఫైనల్ జాబితాను ప్రకటించిన అధికారులు

★ఆలస్యంగా ప్రకటించడంతో అందరిలో టెన్షన్



తాండూరు,మేజర్ న్యూస్ (జనవరి 12)॰తాండూరు మున్సిపల్ అధికారులు సోమవారం నాడు సాయంత్రం మున్సిపల్ ఓటర్ల ఫైనల్ జాబితాను ప్రకటించారు.మున్సిపల్ పరిధిలోని 36 వార్డులకు సంబంధించి ఓటర్ల వారిగా ఫైనల్ జాబితాను ప్రకటించారు.ప్రతి వార్డుకు సంబంధించిన జాబితాను మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో పెట్టారు. మధ్యాహ్నం వరకు జాబితాను ప్రకటించక పోవడంతో వివిధ పార్టీ లకు చెందిన నేతలు, పలువురు తీవ్రంగా మండిపడ్డారు.ఎట్టకేలకు జాబితాను ప్రకటించడంతో అందరిలో నెలకొని ఉన్న టెన్షన్‌కు తెరపడింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమేష్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు వంశీదర్, నరేష్, జూనియర్ అసిస్టెంట్ లు, వార్డు అధికారులు పాల్గొన్నారు

## శివ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 12) : యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని శివ యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్, ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, శివ యూత్ వ్యవస్థాపకులు పాషం లక్ష్మణ్ యాదవ్‌తో కలిసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొండల్ రెడ్డి మాట్లాడుతూ.... స్వామి వివేకానంద ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగితేనే యువత శక్తి సమాజ మార్పుకు ఉపయోగపడుతుందని, స్వామి వివేకానంద చూపిన బాటలో నడిస్తే దేశ అభివృద్ధికి బలమైన పునాది పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ యూత్ అధ్యక్షుడు సూర్య నాయక్, ప్రధాన కార్యదర్శి గోపాల్ కృష్ణ, ఉపాధ్యక్షులు సాయి కుమార్, రవి నాయక్, శ్రీకాంత్, రవీందర్ నాయక్, దిగంబర్, రాజా, కరణ్, విజయ్, విగ్నేష్, సుమన్, నవరాతన్, కైలాష్, వీలాష్, జ్ఞానేశ్వర్, మౌళి తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## మేడ్చల్ జిల్లా మాదిగ జాగృతి సంఘం అధ్యక్షుడిగా సైదులు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 12)॰ మేడ్చల్ జిల్లా మాదిగ జాగృతి సంఘం కమిటీ అధ్యక్షుడిగా సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో మాదిగ జాగృతి సంఘం జిల్లా కమిటీ ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కన్వీనర్ అంజయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజ్‌కమల్, జిల్లా ఇన్‌చార్జి లింగస్వామి, జిల్లా హానరబుల్ డైరెక్టర్ జనార్ధన్, శ్రీనివాస్‌తో పాటు సంఘ పెద్దల సమక్షంలో జిల్లా కమిటీ ఏర్పాటైంది. ఈ సందర్భంగా 95 మంది జిల్లా సభ్యులు పాల్గొని సైదులును జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర కన్వీనర్ అంజయ్య ఆయనను అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ, గత రెండేళ్లుగా సంఘ కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పనిచేస్తూ జిల్లాలోని ప్రతి ప్రాంతంపై పట్టున్న సైదులును జిల్లా కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షణీయమని అన్నారు. మాదిగ సమాజ సమస్యల పరిష్కారానికి ఆయన నాయకత్వం కీలకమని అభిప్రాయపడ్డారు.నూతన అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని కార్యాచరణ ద్వారా నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. మేడ్చల్ జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణం, ప్రతి గల్లీలోని మాదిగ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకుంటానని తెలిపారు. మాదిగ సమాజ ఆరోగ్యం, కుటుంబాల ఆర్థిక స్థితిగతులపై సమగ్ర అధ్యయనం చేసి, గణాంకాలతో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించి న్యాయమైన డిమాండ్ల సాధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు.మాదిగ సమాజంలో రక్తహీనత, కిడ్నీ సమస్యలు, గుండెపోటులు, మహిళల్లో అధికంగా గర్భస్రావాలు చోటుచేసుకుంటున్నాయని, వీటికి ప్రధాన కారణం పోషకాహార లోపమేనని సైదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల నివారణ కోసం పోషకాహార నిపుణుల సూచనలతో రూపొందించిన ఆహార నియమాలను ప్రతి మాదిగ కుటుంబానికి తెలియజేస్తూ, జిల్లా వ్యాప్తంగా కుటుంబాల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు తాను గ్రామగ్రామాన వెళ్తానని చెప్పారు. మాదిగ జాతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొంటూ ప్రజల ఆశీర్వాదాలు కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం నాయకులు, కార్యకర్తలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఓటర్ల తుది జాబితా విడుదల



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 12): మున్సిపల్ ఓటర్ల తుది జాబితాను సోమవారం స్థానిక మున్సిపాలిటీలో కమిషనర్ బలరాంనాయక్ విడుదల చేశారు. మున్సిపల్ పరిధిలోని 12 వార్డుల వారీగా ఓటర్ల ఫోటోలతో కూడిన జాబితాను విడుదల చేశారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలనుగుణంగా తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేసినట్లు కమిషనర్ బలరాంనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్-3లో ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం



బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 12): బొంరాస్‌పేట్ మండల కేంద్రానికి చెందిన ఆళ్లగడ్డ యాదయ్య కుమారుడు నవీన్‌కుమార్ యాదవ్ గ్రూప్-3లో ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం బొంరాస్‌పేట్ గ్రామ సర్పంచ్ వీరేశలింగం, మాజీ ఎంపీటీసీ నర్సిములునాయుడు నవీన్‌కుమార్‌యాదవ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరేశలింగం మాట్లాడుతూ నవీన్‌కుమార్‌యాదవ్ చిన్నప్పటి నుంచి చదువుపై శ్రద్ధ, పట్టుదలతో ఉద్యోగం సాధించడం అభినందనీయం అన్నారు. పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏది లేదని నవీన్‌కుమార్ యాదవ్ రుజువు చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో జానకంపల్లి సర్పంచ్ సానవోని వెంకటయ్య పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 12): బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 53 మంది లబ్ధిదారులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్నగౌడ్, ఆర్ఐ శిరీష, సర్పంచ్ వీరేశలింగం, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, నర్సిములునాయుడు, ఉమాపతి, భీమ్‌రెడ్డి, సంతోష్‌నాయక్, డాక్యానాయక్, లక్ష్మప్ప, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## జిరో బిల్ ప్రొసిడింగ్స్ అందజేత



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 12)॰ దోమ మండల పరిధిలో ని గోడుగోనిపల్లి గ్రామ పంచాయతీ ఆఫీస్ దగ్గర ఉచిత విద్యుత్ (కరెంట్ ) 0 బిల్ ల ప్రొసిడింగ్స్ పంపిణి కార్యక్రమంలో పాల్గొని ప్రొసీడింగ్స్ పంపిణి చేసిన గ్రామ సర్పంచ్ గుజ్జు దశరథ రెడ్డి ,ఉప సర్పంచ్ వెన్నచేటి భీమయ్య వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు విద్యుత్ లైన్మెన్ సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ షాప్‌ను ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన సర్పంచ్ పూజారి బాబు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 12 ):నూతన చౌక ధరల దుకాణం ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి సర్పంచ్ జాపాల పూజా హరిబాబు వినతి పత్రం అందజేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో వినతి పత్రం అందజేస్తూ కందుకూరు మండలం బేగంపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని అనుబంధ గ్రామాలైన తురకగూడ, గాజుల బురుజు తండా గ్రామాలు బేగంపేట్ గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నందున ప్రజలకు దూర భారం అవ్వడంతో పాటు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ కు విన్నవించారు. గ్రామ ప్రజల అవసరాల దృష్టిలో పెట్టుకొని నూతన షాపును ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను సర్పంచ్ కోరారు.

# గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- చెన్నారెడ్డి గూడలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 12) : గ్రామీణ స్థాయిలో క్రీడలు నిర్వహించి, క్రీడాకారులను ప్రోత్సహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును గ్రామ సర్పంచ్ పగడాల విజయ వెంకటేష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోసలిజం లక్ష్యాలు కలిగి ఉండి , కేవలం పోరాటాలే కాకుండా యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను, వారి నైపుణ్యాలను వెలికి తీయడం కోసం ప్రతి సంవత్సరం క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒలింపిక్స్ పథకాలలో మన దేశం పతకాలు సాధించలేకపోవడానికి కారణం దేశ యువతలో శక్తి సామర్థ్యాలు లేక కాదని, ప్రభుత్వాల ప్రోత్సాహం , బాధ్యత లేక అని విమర్శించారు. గ్రామాలలో అనేక మంది యువతలో శక్తి సామర్థ్యాలు ఉన్నాయని, వారిని ప్రోత్సహించడం కోసం ప్రభుత్వాలు చేయలేని పనులను ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ విద్యార్థి, యువజన సంఘాలు చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆర్ స్వామి, నాయకులు ప్రహ్లద్, పాండు, కిషన్, చంద్రయ్య, మోతీలాల్, యవకులు, మహిళలు, పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 12)ః స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ డివిజన్ బిజెపి కార్యాలయంలో మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని, ఆధ్యాత్మికతను విశ్వవాప్తం చేసిన చైతన్య మూర్తి అని, తత్వవేత్త, యువతకు స్ఫూర్తి ప్రధాత అని ఆయన ఆశయాలతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, మాజీ కో అప్షన్ నెంబర్ జె.సిద్దప్ప, పాకనాటి సత్యనారాయణ, మదు ఓర్సు రాజేశ్ తోపాటు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఒకే ఒక్క దరఖాస్తు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 12)పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కి ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు. అందులో జీరో బిల్లు మంజూరు చేయాలని మంగళపల్లి గ్రామం నుండి ఒకే ఒక్క ఫిర్యాదు వచ్చినట్లు ఆమె వివరించారు. సమస్య పరిష్కారానికి ఫిర్యాదును సంబంధిత శాఖ అధికారులకు పంపించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పాటుపడాలి - ఎంపీడీవో కుసుమ మాధురి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీవో కుసుమ మాధురి కోరారు. సోమవారం మండలంలోని



సీతారాం నగర్ తండాలో చేపడుతున్న నర్సరీ పనులను సర్పంచ్ సరిత, ఉపసర్పంచ్ దీపిక, వార్డు సభ్యులతో కలిసి నర్సరీ పనులు ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి సేకరణ, నర్సరీలో మొక్కల పెంపకం లో తగుజాగ్రత్తలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అనిల్ కుమార్ ,లక్ష్మణ్, లక్ష్మి ,కావేరి, రోజ, ఫీల్డ్ అసిస్టెంట్ జైపాల్, పంచాయితీ కార్యదర్శి ప్రసాద్, నర్సరీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు



రంగారెడ్డి జిల్లా, మేజర్‌న్యూస్(జనవరి 12) ః ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంకగాంధీ పుట్టినరోజు సందర్భంగా మీర్‌పేట్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, టీయూఎఫ్‌డీసీ కార్పోరేషన్ చైర్మెన్ చల్లా నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, ఇచ్చిన ఆరు గ్యారంటిలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, పీసీసీ సభ్యులు అమరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరాథ్, మీర్‌పేట్ మాజీ కార్పోరేటర్ కవితబాల్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షులు శ్రీనివాస్, హనుమాన్ ఆలయ డైరెక్టర్ సంతోష్, మీర్‌పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పద్మ, ఆరుణదేవి, గంగమ్మ, మీర్‌పేట్ సోషల్ మీడియా కన్వీనర్ సిద్దేశ్వర్‌చారి, శేఖర్‌రెడ్డి, పరశురామ్, సుభాష్‌రెడ్డి, మురళిగౌడ్, సైదులు, యాదవ్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# దొడ్డి కొమురయ్య పోరాట పటిమ ఆదర్శనీయం

- హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ
- ముచ్చర్ల లో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ
- కురుమలు రాజకీయ, ఆర్థిక రంగాలలో రాణించాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 12): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జీవితం, పోరాట పటిమ అందరికీ ఆదర్శమని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం ముచ్చర్ల లో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహవిష్కరణ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం కురుమ సంఘం మండల అధ్యక్షులు అచ్చన పాండు అధ్యక్షతన నిర్వహించిన సభలో దత్తాత్రేయ, ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడుతూ.... తొలిదశ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కొమురయ్య తన ప్రాణాన్ని పణంగా పెట్టి పోరాడారని కొనియాడారు. అమర వీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కొమురయ్య అమరత్వం అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. కురుమలు రాజకీయ ఆర్థిక రంగంలో రాణించాలని సూచించారు. యువకులు ఉన్నతమైన చదువులు చదివి ఉద్యోగాలు సాధించాలని పేర్కొన్నారు కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం నాయకులు క్యామ మల్లేష్, జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సిద్దాల దశరథ, రాష్ట్ర నాయకులు సదానందం, నియోజకవర్గ కార్యదర్శి ఎగ్గిడి సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి సిద్దాల శ్రీను, ముచ్చర్ల గ్రామ అధ్యక్షులు శంకరి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్, ముచ్చర్ల సర్పంచ్ ఊటు పద్మ, సర్పంచ్ లు గొరికల బీరప్ప, కొంగళ్ల అనిత కృష్ణ, మాజీ సర్పంచ్ కాసా నరసింహ, పలు మండలాల, గ్రామాల కురుమ సంఘం నాయకులు, యువకులు , భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తుర్కయంజాల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 12 ): తుర్కయంజాల్ పరిధిలోని రాగన్నగూడ కూడలి వద్ద భారతీయ జనతా యువ మోర్చ తుర్కయంజాల్ ప్రధాన కార్యదర్శి మారగౌని విశాల్ గౌడ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద అంటే కేవలం ఒక సన్యాసి మాత్రమే కాదని ఆయన ఒక గొప్ప ఆలోచనాపరుడు, విప్లవకారుడు యువతకు మార్గదర్శి అని అన్నారు.ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు బచ్చిగళ్ళ రమేష్, పల్స శ్రవణ్ కుమార్ గౌడ్, కొంద్రు పురుషోత్తం, కొత్త రామ్ రెడ్డి, కరాడి అనిల్ కుమార్, కందాల బలదేవ్ రెడ్డి, బిక్షపతి, తుర్కయంజాల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి, కొలను రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్ గౌడ్, ఆరని నాగరాజు, కాంచనని దాస్, శ్రీకాంత్ రెడ్డి, ధారా వెంకటేష్, ఎలిమినేటి భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి

▶▶ రెవెన్యూ సదస్సుల పెండింగ్‌పై ప్రత్యేక దృష్టి ▶▶ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి 12): జిల్లాలో భూభారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను వేగంగా పరిశీలించి దరఖాస్తుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని దుండిగల్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి, రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఆలస్యం లేకుండా పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేయాలని దుండిగల్ తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డికి సూచించారు. ప్రజలు చిన్న సమస్యలకే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భూసంబంధిత సమస్యల పరిష్కారంలో జాప్యం తగదని, కాలపరిమితి పాటిస్తూ ఫలితాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సాధారణ పరిపాలనా తనిఖీ నిర్వహించిన అదనపు కలెక్టర్, రికార్డుల నిర్వహణ, ఫైళ్ల ప్రాసెసింగ్, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్ష చేశారు. సేవల నాణ్యత మరింత మెరుగుపడేలా అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన భూభారతి, రెవెన్యూ సదస్సుల ఉద్దేశ్యం పేదలు, రైతులు ఎదుర్కొంటున్న భూసంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమేనని, ఆ లక్ష్యం సాధనకు అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం తగదు

▶▶ ప్రతి దరఖాస్తు పై సత్వర చర్యలు చేపట్టాలి

▶▶ జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి 12): ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు వెంటనే అందజేసి, ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్?మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి డీఆర్‌ఓ మొత్తం 71 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎంతో వ్యయ ప్రయాసలు పడుతూ తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకంతో ప్రజలు ప్రజావాణికి వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అధికారులందరిపైనా ఉందని పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకొని వెంటనే చర్యలు చేపట్టాలని, దరఖాస్తుల పరిశీలనలో ఏ మాత్రం ఆలస్యం జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. వివిధ శాఖలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీలు ఎక్కువగా పెండింగ్ ఉన్న శాఖలు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంటవెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులకు డీఆర్‌ఓ హరిప్రియ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెరినిటీలో వైభవంగా సంక్రాంతి, వివేకానంద జయంతి వేడుకలు..








కీసర,మేజర్ న్యూస్,(జనవరి 12):నాగారం సెరినిటీ పాఠశాల్లో సంక్రాంతి, స్వామి వివేకానంద జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. సోమవారం పాఠశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ...ప్రపంచాన్ని మార్చగలిగే అత్యంత శక్తి వంతమైన ఆయుధం విద్య అని, త్రికరణ శుద్ధి గా నేర్చుకొని, సాధన చేసినపుడు మాత్రమే విజయం సిద్దిస్తుందని అన్నారు. నాగారం, రాంపల్లి సెరినిటి పాఠశాలల వ్యవస్థాపకురాలు నోముల వసంత ఆధ్వర్యంలో వేడుకలను కన్నులపండుగల నిర్వహించారు. విద్యార్థులు రంగవలుల్లో ఉత్సహంగా పాల్గొనగా అందరిని ఆకర్షించిన ముగ్గులను ఎంపిక చేసి విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు.సంక్రాంతి దేశంలో రకరకాల పేర్లు తో జరుపుకుంటారని, రంగవల్లులు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి బింబిస్తాయని, వాటిని బావితరాలకు అందించటం కోసమే ప్రతి సంవత్సరం సెరినిటి పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తామని పాఠశాల కరెస్పాండంట్ శ్రీ నోముల జంగిరెడ్డి తెలిపారు.అత్యంత కోలాహలంగా, ఆనందోత్సాహాలతో తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కీసర ఆర్డీఓ రాజేష్ కుమార్‌కు శుభాకాంక్షలు



కీసర, మేజర్ న్యూస్(జనవరి 12): కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన రాజేష్ కుమార్ ను నాగారం డివిజన్ రాంపల్లి వాసులు మర్యాదపూర్వకంగా శాలువాతో సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా రాంపల్లి గ్రామానికి చెందిన గండి అంజయ్య గౌడ్, ఎలిజాల చిన్న శ్రీశైలం గౌడ్, నెల్లుట్ల విజయభాస్కర్, బందెల పరమేష్ తదితరులు ఆర్డీఓ రాజేష్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కీసర రెవెన్యూ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి పారదర్శకంగా, వేగంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఆర్డీఓ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలకు న్యాయం జరిగేలా విధులు నిర్వర్తిస్తానని, రెవెన్యూ పరిపాలనను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

▶▶ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్

▶▶ ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్ రావు



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 12):ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో లక్ష్యంగా పెట్టుకొని ప్రజా ప్రభుత్వం పనిచేయడం జరుగుతుందని ఇందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికి గృహజ్యోతి పథకం వర్తింప చేయడం జరుగుతుందని కుల్కచర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్ర భూపాల్ రావు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో లబ్ధిదారులకు గృహజ్యోతి పథకం పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముజాహిద్ పూర్ గ్రామనికి 900 గృహ జ్యోతి పత్రాలు అందజేసి ప్రతి ఒక ఇంటికి (200 యూనిట్ల వరకు కరెంటు మాఫీ) సర్టిఫికెట్లను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి....

▶▶ యువతకు మార్గదర్శి స్వామి వివేకానందుడు

▶▶ మాజీ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప

▶▶ వాలీబాల్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు





యాలాల, మేజర్ న్యూస్(జనవరి 12):మండల పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో సోమవారం స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా యాలాల మాజీ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప ముఖ్య అతిథులుగా పాల్గొని,స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.స్వామి వివేకానంద తన బోధనలతో భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేశారని, నేటి యువతకు ఆయన ఆదర్శప్రాయుడని అన్నారు.అగ్గనూర్ అనంతయ్య జ్ఞాపకార్థం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు.వాలీబాల్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం,వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అగ్గనూర్ ఉపసర్పంచ్ వెంకటయ్య,వార్డు సభ్యులు, యువజన సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జుంటుపల్లి గ్రామంలో డ్వాక్రా భవనంకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ శ్రీవాణిరమేష్ గౌడ్



యాలాల, మేజర్ న్యూస్ (జనవరి 12): తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జుంటుపల్లి గ్రామంలో సర్పంచ్ శ్రీవాణి గౌడ్, సీనియర్ నాయకుడు విజయ్ కుమార్ తో కలిసి డ్వాక్రా భవనానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు

జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 12):మామిడిపల్లిలో అతి ప్రాచీనమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని సోమవారం ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో లెక్కింపు జరిగింది. శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపులో రూ. 1,29,616 ఆదాయం వచ్చిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, ధర్మకర్తలు చీమల దారి చెన్నయ్య, కానాగుల భాస్కర్, ఎలుగపల్లి అనిత, గొండ్యాల శేఖర్, గుర్జని రాధిక, ఆదిల్ల రజనీకాంత్, నాయకులు లాల్ సతీష్ గౌడ్, లాల్ విజయ్ గౌడ్, ఇసంపల్లి రాజ్ కుమార్ గౌడ్, ఆలయ అర్చకులు, సిబ్బంది, పోలీస్ అధికారులు ఉన్నారు.



# సామాజిక సమీకరణతో పార్టీ బలోపేతం..జిహెచ్ఎంసి ఎన్నికలే లక్ష్యం

**నాదర్ గుల్, బడంగ్ పేట్, బాలాపూర్‌కు త్వరలో కొత్త కాంగ్రెస్ అధ్యక్షులు**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 12): మహేశ్వరం నియోజకవర్గం ప్రత్యేక జోన్‌గా మారే దిశగా కసరత్తు.. కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతుందిని ధీమా వ్యక్తం చేశారు.

నేతల ధీమా జిహెచ్ఎంసిలో విలీనం చేసిన నాదర్ గుల్, బడంగ్ పేట్, బాలాపూర్ డివిజన్లను హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేసే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ కార్యాచరణను వేగవంతం చేస్తోందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ( కే ఎల్ ఆర్ ) స్పష్టం చేశారు. త్వరలో డివిజన్ల వారీగా పార్టీ పదవుల భర్తీ జరగనున్న నేపథ్యంలో తుక్కుగూడలోని కాంగ్రెస్ కార్యాలయంలో నాదర్ గుల్, బడంగ్ పేట్ డివిజన్ల సీనియర్ నాయకులు, వివిధ విభాగాల నేతలతో కే ఎల్ ఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పార్టీ పదవుల భర్తీలో సామాజిక సమీకరణ, సీనియార్టీ, ప్రజల మధ్య పని చేసే నాయకులకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో అవకాశం త్వరలో జరగనున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో యువజన కాంగ్రెస్‌కు తగిన అవకాశాలు కల్పించాలని మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్ కోరారు. వెంటనే స్పందించిన లక్ష్మారెడ్డి ఈ అంశాన్ని టీ పీ సీ సీ తో పాటు పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

పార్టీ పదవుల భర్తీ తర్వాత ఎన్నికలపై ఫోకస్ పాత బడంగ్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని మూడు డివిజన్లలో పార్టీ పదవుల భర్తీ పూర్తయ్యాక జిహెచ్ఎంసి ఎన్నికలపై పూర్తిగా దృష్టి సారించాలని నేతలకు లక్ష్మారెడ్డి సూచించారు. రిజర్వేషన్ల నేపథ్యంలో కూడ కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం ఉందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రత్యేక జోన్ ప్రతిపాదన పరిశీలనలో మహేశ్వరం నియోజకవర్గంతో పాటు పక్క నియోజకవర్గాల డివిజన్లను కలుపుతూ ప్రత్యేక జోన్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ ప్రతిపాదన అమలైతే, జిహెచ్ఎంసి పరిధిలోని ఈ ప్రాంతాలకు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాదర్ గుల్, బడంగ్ పేట, అల్మాస్ గూడ, గుర్రంగూడ, బాలాపూర్ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ బలోపేతానికి కట్టుబాటును పునరుద్ఘాటించారు.

# హ్యూమన్ రైట్స్ రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా పన్నాల శ్రీకాంత్ రెడ్డి నియామకం





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 12) : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ బోర్డ్ ఉప కార్యాలయంలో సోమవారం తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మొగిలి చంద్రు, జనరల్ సెక్రెటరీ గార్లపాటి సతీష్ కుమార్ లు కలిసి నూతనంగా నియమితులైన రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా పన్నాల శ్రీకాంత్ రెడ్డి, కల్వకుర్తి డివిజనల్ ప్రెసిడెంట్‌గా సేవకుల శివప్రసాద్, కల్వకుర్తి మండల బోర్డ్ ప్రెసిడెంట్‌గా చెరుక నరసింహులు, కల్వకుర్తి మండల బోర్డ్ జనరల్ సెక్రెటరీగా సముల రమేష్ లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మొగిలి చంద్రు మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 19 (ప్రాథమిక స్వేచ్ఛలు), ఆర్టికల్ 21 (జీవితం, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కు) ప్రతి పౌరునికి అత్యంత ముఖ్యమైన మౌలిక హక్కులని స్పష్టం చేశారు. ప్రజలపై అక్రమ అరెస్టులు, వేధింపులు, దౌర్జన్యాలు, మహిళలు, పిల్లలు, బలహీన వర్గాలపై జరిగే అన్యాయాలను చట్టబద్ధంగా ప్రశ్నించడం మానవ హక్కుల కార్యకర్తల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి పదవీధారి చట్ట పరిధిలోనే పనిచేస్తూ, పోలీస్, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ విభాగాల చర్యల్లో ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘన కనిపిస్తే, వాటిని సాక్ష్యాధారాలతో నమోదు చేసి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, న్యాయం సాధించే వరకు పోరాడాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు. ఎలాంటి వ్యక్తిగత దూషణలు, చట్ట విరుద్ధ చర్యలకు తావు లేకుండా, రాజ్యాంగబద్ధంగా మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఏల సురేందర్ రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు విజమానుల రాము, ఉమెన్ వింగ్ తెలంగాణ స్టేట్ బోర్డ్ జనరల్ సెక్రెటరీ సుమా భార్గవ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**–కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీపీ –మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 12) ః కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మంత్రులు దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మద్దెల చింటు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, అల్లవాడ సర్పంచ్ లావణ్యయాదయ్య, వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో మంత్రుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పార్టీలో కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్ మాట్లాడుతూ... స్వంత గూటికి రావడం చాలా సంతోషంగా ఉందని, చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని చెప్పారు. చేవెళ్ల మున్సిపల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, మూడిమ్యాల సోసైటీ మాజీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మాజీ జడ్పీటీసీలు కాలె శ్రీకాంత్, మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, నాయకులు యాలాల మహేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారుల సంక్షేమమే సమగ్ర నివేదిక రూపకల్పన




కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 12): తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్ దిశానిర్దేశంపై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ప్రత్యేక కార్యాచరణను నివేదిక రూపకల్పన చేపట్టిందని కమిటీ ప్రతినిధులు జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు నంగావత్ రాజేష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి బండారు శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు శీలం విజయేందర్ విలేఖరులకు ప్రకటనలో వెల్లడించారు. సోమవారం తెలంగాణ వివిధ ఉద్యమ సంఘాల కమిటీ సభ్యులు, ఉద్యమ కారులతో కలసి వారి స్థితి గతుల

పై సమగ్ర నివేదికను తయారు చేస్తున్నామని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యమకారులుకు వారి ఆకాంక్షలు ఎంతవరకు నెరవేరాయనే అంశంపై సమీక్ష స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల ప్రస్తుత జీవన స్థితిగతులు, వారికి అందాల్సిన ఫలాలపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు.. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేసి, ఉద్యమకారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఒక పక్కా 'బ్లూ ప్రింట్' ను రూపొందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు, ఉద్యమకారులందరికీ తగిన గుర్తింపు మరియు సంక్షేమం దక్కేలా చూడటమే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క ప్రధాన లక్ష్యం అని త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను కవిత ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీకి అందజేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉండెల బాబూరావు, రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ కాటన్ జిన్నింగ్ మిల్లు అధినేత మహమ్మద్ వాసిం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్‌లకు సన్మానం

**- కొత్తగా ఎన్నికైన మండల సర్పంచ్‌లకు సన్మానం**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:11): మండల పరిధిలోని లాల్ పహాడ్ లోని సూపర్ కాటన్ మీల్ యజమాని మహమ్మద్ వసిం కాటన్ మీల్ లో ఈ రోజు మండల సర్పంచ్ లకు సన్మానం చేశారు. అనంతరం సూపర్ కాటన్ మీల్ యజమాని మహమ్మద్ వాశిం మాట్లాడుతూ నూతన సర్పంచ్ లు గా ఎన్నికైన సర్పంచ్ లు ప్రజాసేవకు అంకితం కావాలని ఆయన కోరారు. అలాగే మీమి గ్రామాలలో ప్రతి సర్పంచ్ గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు. మీరందరూ గ్రామాలలో ప్రజలమన్నాన పొందాలని నేను అందిస్తున్నా అని ఆయన అన్నారు కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ అధ్యక్షతన ఈ సన్మానం జరిగింది. చౌదరి గూడెం సర్పంచ్ చంద్రబాబు గౌడ్, ఉపసర్పంచ్ హాజరు అలి, తుమ్మల పల్లి అజమ్ పటేల్, లాచ్యం పెట్. రాములు యాదవ్, వెంకటేశ్. ఏనికే పల్లి, బెక్కెమ్ శశిధర్ జిల్లేడు, ఏ. కృష్ణయ్య, లక్ష్మి రాములు, మొగల్ గిద్ధ, శ్రీనివాస్ రెడ్డి చిన్న ఉమ్మెంత్యల్, సందీప్ గౌడ్, అప్పరెడ్డి గూడ, బంగారు రాములు,. ఇబ్రాఇం, మహబూబ్ బై, బంగారు అంజయ్య, అజీజ్, తబ్రెజ్, అలింపాశా, మాధవ రెడ్డి, అయుబు, రియాజ్, విద్యాసాగర్, అబ్దుల్ సమద్, నదీం, అసిం

## యువతకు ఆదర్శం స్వామి వివేకానందుడు



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 12):నేటి యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని, ఆయన అడుగుజాడల్లో నడవాలని సామాజిక సంఘ కర్త ఘనాటే రాజు యువతకు సూచించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఘనాటే రాజు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల విశిక్షణ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత మంచి మార్గంలో నడిచి సమాజ అభివృద్ధికి, హిందూ ఐక్యతకు కృషి చేయాలన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

▶▶ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ▶▶ కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్ సుధీర్,మున్సిపల్ కమిషనర్లు






వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 12):రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ..... మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్ లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

★రాంపూర్ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 12):గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాంపూర్ సర్పంచ్ చెక్కల తిరుపతయ్య అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతయ్య మాట్లాడుతూ... గ్రామంలో నెలకొని ఉన్న మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్ రెడ్డి, ఉప సర్పంచ్ శంకర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పూడూరు గ్రామ ప్రజలకు శవపేటిక అందజేత

★ రాజేశ్వర్ గౌడ్ జయంతి సందర్భంగా సేవాభావానికి నిదర్శనం



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 12): మేడ్చల్ మాజీ సర్పంచ్ రామన్నగారి రాజేశ్వర్ గౌడ్ (చిలుక రాజు) జయంతి సందర్భంగా పూడూరు గ్రామ ప్రజలకు శవపేటిక (డెడ్ బాడీ ఫ్రీజర్)ను అందజేశారు. వారి తనయుడు, మాజీ కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ సోమవారం ఈ శవపేటికను గ్రామానికి అందజేయడం జరిగింది. జయంతి సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం మణికంఠ గౌడ్ మాట్లాడుతూ, తన తండ్రి రాజేశ్వర్ గౌడ్ జయంతి సందర్భంగా ఆపదలో ఉన్నవారికి అవసరమయ్యే విధంగా గ్రామానికి శవపేటికను అందజేశామని తెలిపారు. ఇది తన తండ్రికి ఘన నివాళిగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు చిలుక రాజుతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ఎల్లప్పుడూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచేవారని, తండ్రి బాటలోనే తనయుడు మణికంఠ గౌడ్ కూడా సేవా భావంతో ముందుకు సాగుతున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కోలా వెంకటేష్, శేఖర్ రెడ్డి, మల్లెల కృష్ణ, తుపాకుల కృష్ణ, దుంది గళ్ల శంకర్, మల్లికార్జున్, మాజీ ఉపసర్పంచ్ మానేపల్లి వెంకటేష్, గ్రామ స్తులు విఠల్, డప్పు కృష్ణ, ప్రభాకర్, శేఖర్, బాలకృష్ణ రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

# దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు వివేకానందుడు..

▶▶ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ▶▶ అన్నోజిగూడలో సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 12) : యువతకు స్ఫూర్తి ప్రదాతగా, భారత దేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహానుభావుడు స్వామి వివేకానందుడని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్, ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో సోమవారం సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డితో కలిసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ..... స్వామి వివేకానంద బోధనలు నేటి యువతకు దిశానిర్దేశకమని అన్నారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలను అలవర్చుకుంటేనే యువత శక్తి సమాజ మార్పుకు ఉపయోగపడుతుందని తెలిపారు. చదువు, సేవ, త్యాగంతో ముందుకు సాగినప్పుడే వ్యక్తిగత అభివృద్ధితో పాటు దేశాభివృద్ధి కూడా సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, శారీరక, మానసిక బలాన్ని పెంపొందించుకుంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద చూపిన మార్గంలో నడిస్తే భారత దేశం ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జవాజీ అశోక్, కొంతం రాంరెడ్డి, సింగిరెడ్డి అర్జున్ రెడ్డి, సూర్య యూత్ ప్రధాన కార్యదర్శి యంజల శివ, యూత్ సభ్యులు బతుకుల శ్రీకాంత్ గౌడ్, ఇసుక రాఘవేందర్ రెడ్డి, జవాజీ శరత్, చిక్క విక్రమ్ గౌడ్, గాంధారి ప్రశాంత్, విశ్వ, శివప్రసాద్, ఈశ్వర్, పవన్, చింటూ,తిరుమల్ రెడ్డి, కృష్ణ, నాగరాజ్ రెడ్డి, మని, పవన్, చింటూ, హరీష్, స్థానిక యువకులు, పెద్దలు పాల్గొని స్వామి వివేకానంద ఆశయాలను స్మరించుకున్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు యువతలో నూతన ఉత్సాహం, బాధ్యతాభావాన్ని నింపాయని నిర్వాహకులు తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం :ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడూర్,మేజర్ న్యూస్(జనవరి 12): కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే పరమవదిగా పనిచేస్తున్నారని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం పరిధిలోని మన్నెగూడ గ్రామంలో సర్పంచ్ ధరక్షన్ తమన్న అజీమ్ పటేల్ స్థానిక నాయకులతో కలిసి గృహ జ్యోతి పథకం లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్క పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పేద ప్రజలకు ఒక వరం అని కొనియాడారు.మండల పరిధిలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ రఘునాథరెడ్డి,సర్పంచ్ లు కిషోర్ పాషా,కాటం రామచంద్రయ్య,అంబటి రాజు,చిన్న నారాయణ,వెంకటేష్,రాజు, ఉప సర్పంచ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి...



యాలాల, మేజర్ న్యూస్(జనవరి 12):యువతను స్వామి వివేకానందుడే మాకు స్ఫూర్తి అంటున్నారు మండల కేంద్రంలో యువకులు. సోమవారం గ్రామంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సిహెచ్ శివయ్య రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధిలో, సేవా కార్యక్రమం, క్రీడాల్లో అన్ని గ్రామాల కంటే యువకులు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. యువకులందరూ కూడా కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధితో పాటు కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు.యువకులు అందరూ కూడా చెడు అలవాట్లకు దూరంగా ఉండి ..మంచి మార్గంలో సన్మార్గంలో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శోభారాజురెడ్డి, మాజీ వికారాబాద్ జిల్లా కో–అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ,కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య, వార్డ్ సభ్యులు ,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివివేకానంద జయంతి

ఏకల్ గ్రామోతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు పోటీలు




బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 12) : బొంరాస్‌పేట్ మండలంలోని దుప్‌చర్ల గ్రామంలో ఏకల్ గ్రామోతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలకు ముగ్గుల పోటీలు, స్వామివివేకానంద జీవిత చరిత్రపై క్విజ్, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పట్లోళ్ల మల్లారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడం సంతోషదాయకం అన్నారు. గ్రామ ఆడపడుచు సవిత ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్‌పై అభిమానంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి మహిళలను ఉత్తేజపర్చడం అభినందనీయం అన్నారు. స్వామివివేకానంద జీవిత చరిత్ర గురించి సర్పంచ్ మల్లారెడ్డి వివరించారు. యువత ఫలితాలు సాధించాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అజ్ఞాన, అంధకారం వైపు పయనిస్తే జీవితం అంధకారం అవుతుందన్నారు. సుస్థిరమైన సంకల్పంతో ఏ పనినైనా ఆచరిస్తే ఆ క్షణమే విజయం ఎదురొచ్చి స్వాగతం పలుకుతుందనే విషయాన్ని నేటి యువత గుర్తించాలన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచం మొత్తం విరజిల్లేలా వివేకానందుని బోధనలు దోహదపడ్డాయని, ఆయన స్ఫూర్తితో దేశం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సుభాష్‌రెడ్డి, సంగమేశ్వర్, శ్యామ్‌రెడ్డి, కోమటి మల్లేశం, గ్రామస్థులు పాల్గొన్నారు.





# ప్రజా గొంతుక సూర్య దినపత్రిక...

**▶▶ తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ▶▶ సూర్య దినపత్రిక క్యాలెండర్ 2026ను ఆవిష్కరించిన బిఎంఆర్**

తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(జనవరి 12)ః ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అక్రమాలను వెలికితీస్తూ, ప్రజా గొంతుకుగా సూర్య దినపత్రిక నిలిచిందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.ఈ మేరకు సోమవారం ఆయన కార్యాలయంలో సూర్య దినపత్రిక క్యాలెండర్ 2026 ను హైదరాబాద్‌లోని తన కార్యలయంలో పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..... పత్రికలు, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని అన్నారు. సూర్య దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తనయులు బుయ్యని అవినాష్ రెడ్డి,బుయ్యని శివారెడ్డి,డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్ జాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప,పార్టీ నాయకులు అప్పు,సూర్య దినపత్రిక తాండూరు మండల రిపోర్టర్ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ల అభివృద్ధికి అధిక నిధులు

**▶▶ సర్పంచులు ప్రజలతో మమేకంగా ఉండాలి**
**▶▶ చేవెళ్లలో 3 మున్సిపాలిటీలు కైవసం చేసుకోవాలి**
**▶▶ రోడ్ల, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 12) ః రోడ్ల అభివృద్ధికి కావాల్సినని నిధులు మంజూరు చేస్తామని రోడ్ల, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో రూ.95కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజలు ఆశీర్వాదించి గెలిపించిన సర్పంచులు ప్రజలతో మమ్మేకంగా ఉండాలన్నారు. అభివృద్ధితో పాటు గ్రామ పెద్దలకు మర్యాద, గౌరవం ఇవ్వాలన్నారు. బ్రిడ్జీలు, రోడ్లు వేస్తే గెలవమని, మర్యాదగా గౌరవిస్తే గెలుస్తామని చెప్పారు. తెలంగాణలో 75శాతం కాంగ్రెస్ సర్పంచులే గెలిచారని తెలిపారు. పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో 95శాతం కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి చేవెళ్ల కలిసి వచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. గత పాలనపై కేసీఆర్ బిడ్డనే విమర్శిస్తుందన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు చెరగదని, గత ఉమ్మడి రాష్ట్రానికి, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రానికి రంగారెడ్డి జిల్లా ఆధారమన్నారు. రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే నియోజకవర్గంలో అన్ని రోడ్లు డబల్ రోడ్లు చేయించుకున్నారన్నారు. చేవెళ్ల ప్రాంతానికి మరో రూ.100కోట్లు మంజూరు చేస్తానన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు గెలుచుకోవాలన్నారు. చేవెళ్ల ప్రజలకు అండగా ఉంటానని చెప్పారు. చేవెళ్ల అభివృద్ధి జరిగితే ఫ్యూచర్ సిటీ అభివృద్ధి జరిగినట్టేనని తెలిపారు. అనంతరం చేవెళ్ల నియోజకవర్గంలోని సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 100పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేవెళ్లలో రూ.17.50కోట్లతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులకు సోమవారం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆసుపత్రి ఆవరణలో పర్యటించి రోగులను వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ సెంటర్‌లో చికిత్స చేయించుకుంటున్న రోగుల దగ్గరకు వెళ్లి వైద్యం ఎలా ఉందని ఆరా తీశారు.రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి, డీఎంఅండ్‌హెచ్‌వో లలితదేవి, ఆసుపత్రి సూపరిండెంటెంట్ రాజేందర్‌ప్రసాద్, చేవెళ్ల, మూడిమ్యాల సొసైటీ మాజీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మాజీ జడ్పీటీసీలు కాలె శ్రీకాంత్, మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు లొంక శ్రీనివాస్‌గౌడ్, సర్పంచుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మండల, మున్సిపల్ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, బి.శ్రీనివాస్‌గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మాజీ సర్పంచులు బండారి శైలజాఆగిరెడ్డి, దావల్గారి గోపాల్‌రెడ్డి, రమేష్‌గౌడ్, నాయకులు మంగలి యాదగిరి, మద్దెల చింటు, మద్దెల శ్రీనివాస్, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, ఆయా మండలాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వినతి



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 12):తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న 339 మంది అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ ఉపాధ్యాయుల జీతాల పెంచాలని వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో పెండింగ్లో ఉన్న బిల్లు గురించి మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆశ్రమ పాఠశాల అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ ఉపాధ్యాయుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, అధ్యక్షులు సురేందర్ ఉపాధ్యక్షులు బాలరాజ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాజేందర్, ఉపాధ్యాయ బృందం ఘంటసాల పెంటయ్య, కృష్ణయ్య, రాజు, భాగ్యలక్ష్మి, రాధా, చంద్రకళ, బాల్య, రాజ్య, హన్య, లలిత, సైదమ్మ, దీప్తి, గంగారం, సంతోష్, స్వాతి, నీరజ తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో శంషాబాద్ జోన్ కలపడం దుర్మార్గమైన చర్య : మామిడిపల్లి బిజెపి నాయకులు



జల్‌పల్లి, మేనేజర్ న్యూస్ (జనవరి 12):కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ మహానగరం పేరుతో చుట్టుపక్కల మున్సిపాలిటీలను, కార్పొరేషన్ లను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేస్తు బడంగ్పేట్ సర్కిల్,జల్ పల్లి, తుక్కుగూడ,శంషాబాద్, లను శంషాబాద్ జోన్ లో కలిపి హైదరాబాద్ మహానగరంలో విలీనం చేయడం దుర్మార్గమైన చర్య అని బడంగ్ పేట్ కార్పొరేషన్ బీజేపీ నాయకులు పెరమోని నరేష్ యాదవ్, గుర్జని గణేష్ గౌడ్, ఎండీ నయీమ్ అడ్వకేట్ లు, అన్నారు. సోమవారం మామిడి పల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.గతంలో పాత బస్తిలో జరిగిన మత కల్లోలలు అశాంతితో హిందు సోదరులు పాత బస్తిలోని ఆస్తులు అమ్ముకొని నగర శివారు గ్రామాలలో స్థిరబడ్డారని, ఇప్పుడు మరల శివారు ప్రాంతాలను శంషాబాద్ లో విలీనం చేసి తిరిగి గ్రేటర్ హైదరాబాద్ లో కలపడంపై శివారు ప్రాంతాలలోని హిందువులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. శివారు గ్రామాలలో హిందువు సోదరుల ప్రశాంతతను దెబ్బ తిసేల విలీన ప్రక్రియ ఉండొద్దని, ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోని సైబరాబాద్, లేదా మల్కాజిగిరి, కార్పొరేషన్ లలో కలపాలని డిమాండ్ చేశారు. బడంగ్పేట్ సర్కిల్ శంషాబాద్ జోన్ ప్రస్తుత గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్లో కలుపుతూ మా ప్రాంత అభివృద్ధికి అడ్డుకట్ట వేసే కుట్ర జరుగుతుందని మండిపడ్డారు. తమ ప్రాంతాన్ని గ్రేటర్ హైదరాబాద్ విలీనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శంషాబాద్ జోన్ సైబరాబాద్ కార్పొరేషన్లో కలిపితే తప్ప అభివృద్ధి జరగదని, ఇప్పటికైనా ప్రభుత్వం తమ ప్రాంతాలను సైబరాబాద్ కార్పొరేషన్లో కలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పార్టీల ఆతీతంగా పెద్ద ఎత్తున రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శంషాబాద్ జోన్ ప్రజలు, మహిళలు, యువత, నాయకులు పార్టీలకతీతంగా అఖిలపక్షం ఏర్పాటు చేసుకొని బడంగ్పేట్ సర్కిల్,జల్ పల్లి సర్కిల్, అదిబట్ల సర్కిల్,శంషాబాద్ సర్కిల్, శంషాబాద్ జోన్ ను సైబరాబాద్ కార్పొరేషన్ లో కలిపే విధంగా యుద్ధానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.

# స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి : ఎంపీ ఈటల రాజేందర్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 12):స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం స్వామి వివేకానంద 164వ జయంతి సందర్భంగా ఘట్‌కేసర్ ఈడబ్ల్యూఎస్ కాలనీ లో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివేకానంద విగ్రహాన్ని ఎంపీ ఈటెల ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ యువతలో అపారమైన శక్తి, సృజనాత్మకత, మార్పును తీసుకువచ్చే సామర్థ్యం దాగి ఉందని అన్నారు. ఆ శక్తిని సరైన దిశలో మలిచినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. వివేకానందుడు పెద్దపెద్ద విద్యాభ్యాసాలు చేయకపోయినా, తన ఆలోచనలతో, ఆధ్యాత్మిక దృష్టితో భారతదేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా పతాక స్థాయికి తీసుకెళ్లారని, భారతదేశం కేవలం ఒక దేశం మాత్రమే కాదని అది ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు, విజ్ఞానానికి మార్గదర్శి, ఎన్నో రహస్యాలు దాగిన గొప్ప సంస్కృతి కలిగిన భూమి అని వివేకానందుడు ప్రపంచ మహాసభల్లో ధైర్యంగా చాటి చెప్పిన విషయాలను గుర్తు చేశారు. యువత వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని స్వయంక్రమశిక్షణ, క్రమబద్ధమైన జీవనశైలి, సమయాన్ని సద్వినియోగం చేసుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. చదువు, విజ్ఞానం, క్రీడలు, సాంకేతికత, సేవా కార్యక్రమాలు అన్ని రంగాలలో ముందుండి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యువశక్తి అనన్యసామాన్యమైనదని, అజేయమైనదని, ఏ లక్ష్యాన్నైనా సాధించగల సామర్థ్యం యువతకే ఉందని స్పష్టం చేశారు.నేటి సమాజం స్వార్థ భావనతో నిండిపోతున్న ఈ కాలంలో యువత నిస్వార్థ బుద్ధిని అలవాటు చేసుకొని, మంచి గుణాలను ఆచరణలో పెట్టాలని అన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, కరుణ, సేవాభావం వంటి విలువలు వ్యక్తిగత జీవితానికే కాదు సమాజ పురోగతికీ మూలస్తంభాలని వ్యక్తిత్వ వికాసానికి, దేశ నిర్మాణానికి దోహదపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఏనుగు సుదర్శన్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, స్థానిక కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మామిండ్ల ముత్యాలు యాదవ్, బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు, స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మురిపించిన ముత్యాల ముగ్గుల పోటీలు...

**▶▶ చిన్నారులతో సంక్రాంతి సందడి చేసిన డాక్టర్ అనిల్ కుమార్**

**▶▶ సర్పంచ్ నాగమణిని సన్మానించిన డాక్టర్ సాబ్**








యాలాల,మేజర్ న్యూస్(జనవరి 12)ః సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం డాక్టర్ అనిల్ కుమార్ పుట్టిన గ్రామం లక్ష్మీనారాయణపూర్ గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీ,చిన్నారులకు పతంగులతో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.వివేకానంద జయంతి సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు,యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ పోటీలలో సంప్రదాయంతో పాటు ఆధునిక శైలిలో ఆకట్టుకునే ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పోటీలో పాల్గొనగా,ప్రథమ బహుమతిని శిరీష ద్వితీయ బహుమతి వరలక్ష్మి తృతీయ బహుమతిని అనూష గెలుచుకున్నారు.విజేతలకు ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ గుర్రాల నాగమణి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....,మహిళలలో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు కృష్ణారెడ్డి,రాజావర్ధన్ రెడ్డి అడ్వకేట్,ఉపాధ్యాయులు నర్సిరెడ్డి, అంగన్వాడి టీచర్ రాజలక్ష్మి,యువకులు నరేష్ ,హరికృష్ణ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకపరిచి, దాడి చేసిన కేసులో నిందితుడికి రూ.10,000 జరిమానా




పూడూరు,మేజర్ న్యూస్ (జనవరి 12)ః ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకపరిచి, దాడి చేసిన కేసులో పరిగి జెఎఫ్‌సిఎం న్యాయ మూర్తి నాగుల శిల్ప నిందితుడికి రూ.10,000 జరిమానా విధించినట్లు ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి తెలిపారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామానికి చెందిన మిట్ట విజయసింహా రెడ్డి 2017లో ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించి దాడి చేశారు.దీంతో అప్పటి ఎస్ఐ శేఖర్ విజయ సింహా రెడ్డి పై కేసు నమోదు చేసి సమగ్రంగా ధర్యాప్తు చేసి పక్కా అధారాలతో కోర్టులో చార్జ్‌షీట్ దాఖాలు చేశారు.ప్రస్తుత ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి తగిన సమయంలో సాక్ష్యాలను కోర్టులో సమర్పించారు.కేసులోని సాక్ష్యాలు, రికార్డులు మరియు వాదనలు పరిశీలించిన అనంతరం, నిందితుడి ప్రభుత్వ ఉద్యోగి పై దాడికి కారణమయ్యారని న్యాయస్థానం తేల్చింది. ఇందుకు నిందితుడికి దోషిగా నిర్ధారించి రూ. 10,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించించారు. కోర్టు కానిస్టేబుల్‌గా బి. శివ కుమార్ వ్యవహరించారు. ప్రభుత్వ తరఫున ఏపీపీఓ సమీనా బేగం వాదనలు వినిపించారు. ప్రభుత్వ ఉద్యోగులు విధులకు ఆటంకపరిచి మరియు ప్రభుత్వ అధికారులపై దాడులకు పాల్పడితే నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదనిఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. వారికి కఠిన శిక్షలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## చెంగోల్ గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి...



తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(జనవరి 12): స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని చెంగోల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నర్సమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వివేకానందుని విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. గ్రామ సర్పంచ్ నర్సమ్మ మాట్లాడుతూ....., “వివేకానందుని ఆలోచనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయి అని పేర్కొన్నారు. యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవా భావనను పెంపొందించేందుకు స్వామి వివేకానంద స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె తెలిపారు.స్వామి వివేకానంద 1863లో కోల్‌కతాలో జన్మించారు అని అసలు పేరు నరేంద్రనాథ్ దత్త అని తెలియజేస్తూ చిన్ననాటి నుంచే ఆయనలో తత్వశాస్త్రం, ఆధ్యాత్మికతపై ఆసక్తి పెరిగింది అని శ్రీ రామకృష్ణ పరమహంసను గురువుగా స్వీకరించి ఆధ్యాత్మిక మార్గంలో అడుగుపెట్టారని పేర్కొన్నారు.దానితోపాటు ఆయన జీవితం భారతీయ సంస్కృతి, ధర్మం, యువశక్తి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిందని తెలిపారు.యువతలో దేశభక్తి, సేవా భావన, ఆత్మవిశ్వాసాన్ని నూరిపోసేలా ఆయన బోధనలు ఉన్నాయని రామకృష్ణ మఠం, మిషన్‌లను స్థాపించి సేవా కార్యక్రమాలకు జీవం పోశారని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ యువతకు వివేకానందుని ఆలోచనలు మార్గదర్శకమని పేర్కొన్నారు. గ్రామస్థుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు ,యువతీ ,యువకులు పాల్గొన్నారు.

## కార్మికల హక్కులను రక్షించుకుందాం : సిఐటీయూ



యాలాల, మేజర్ న్యూస్:(జనవరి 12)ః మండల కేంద్రంలో పోరు యాత్ర కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప అధ్యక్షత వహించడం జరిగింది. కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారా కార్మిక వర్గ హక్కులను పరిరక్షణ కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పద్మశ్రీ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.స్థానిక కార్మిక నాయకులతో కలిసి పోరుయాత్ర కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ... శ్రమశక్తి నీతి 2025 పేరుతో మోడీ ప్రభుత్వం కార్మిక విధానాన్ని ప్రకటించి,కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కోరలు లేని లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని విమర్శించారు.కొత్త కార్మిక విధానాన్ని ప్రవేశపెట్టాలనుకుంటే ముందుగా యూనియన్ ప్రభుత్వం కేంద్ర కార్మిక సంఘాల భాగస్వామ్యంతో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహించేదని,ఇప్పుడు అలాంటి ప్రయత్నం ఏమి చేయకపోగా కనీసం కేంద్ర కార్మిక సంఘాలను సంప్రదించకుండా అప్రజాస్వామికంగా దొడ్డిదారిన కార్మిక చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు.పార్లమెంట్లో కనీస చర్చ లేకుండా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం చట్టాలను సవరించి కార్మిక వర్గ హక్కులను హరించారని విమర్శించారు.8 గంటల పని దినం, ఎనిమిది గంటల వినోదం, ఎనిమిది గంటల విశ్రాంతి అన్న నినాదాన్ని తొలగించి 12 గంటలకు పని దినాలను పెంచి కార్మికుల విశ్రాంతి వినోదాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు.మూడు షిఫ్టుల స్థానంలో డే షిఫ్ట్, నైట్ షిఫ్ట్ వచ్చి చేరాయని, ఇంట్లో పిల్లలు నిద్ర లేవక ముందే డ్యూటీకి బయలుదేరే బానిస సమాజంలోకి కార్మిక వర్గాన్ని తీసుకెళ్లారని విమర్శించారు. కాంట్రాక్టు వ్యవస్థను,వలస కార్మికులను పెంచి పోషిస్తూ కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం, వేతన చెల్లింపుల చట్టం లేకుండా చేశారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణకై ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ,కే. శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. వెంకటయ్య,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. మైపాల్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య,కేవీపీస్ జిల్లా కార్యదర్శి మల్కయ్య,వివిధ రంగాల కార్మికులు మాణిమల, మంజుల, ఆరిఫ్,శివకుమార్,ఆనందం, శ్రీనివాస్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ అమ్మవారికి పూజలు చేసిన డాక్టర్ సంపత్ కుమార్

**★సంపత్ కుమార్‌ను సన్మానం చేసిన పలువురు**



తాండూరు,మేజర్ న్యూస్ (జనవరి 12)ఃతాండూరు పట్టణంలోని 27వ వార్డులో వెలసి ఉన్న శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి జాతర సందర్భంగా సోమవారం నాడు తాండూరు కు చెందిన డాక్టర్ సంపత్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ ను పలువురు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కోర్వర్ నగేష్, ఆలయ కమిటీ సభ్యులు శరణు బసప్ప, పర్యాద రామకృష్ణ, వీరు, వివేక్, దినేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరిపై దాడిని ఖండిస్తున్నాం

**మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ప్రభాకర్**

కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 12): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడానికి ఎన్ఎస్ యుఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి చేపట్టిన నిరసనకు పోలీసుల లాఠీ చార్జిని ఖండిస్తున్నామని మండల అధ్యక్షులు ఆలేటి ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తూ.. ఎంఎన్ ఆర్ ఈజీఎస్ఏ రక్షణ చట్టానికి మద్దతుగా శాంతియుతంగా చేపట్టిన నిరసనలో ఎన్ ఎస్ యు ఐ నాయకులపై యూపీ పోలీసులు లాఠి చేయడం అత్యంత దా రణమని పేర్కొన్నారు. మా గొంతులు మరింత బిగ్గరగా లేస్తాయని హెచ్చరించారు. డౌన్ డౌన్ మోడీ, బిజెపికి హటావో దేశ్ కి బచావో అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎం ఎస్ యు ఐ నాయకులు సిద్దు, శివ, నవీన్ మహమూద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు....



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 12):కుల్కచర్ల మండల వ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను సోమవారం యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువులు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద చేసిన బోధనలు నేటి యువతకు మార్గదర్శకం అన్నారు. యువశక్తి అనునది అను శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా దేశ చరిత్రను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నేటి యువతకు వివేకానందుడు ఆదర్శప్రాయుడు : కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 12) : నేటి యువతకు వివేకానందుడు ఆదర్శప్రాయుడని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆరుట్ల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివేకానందుని జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి యువత వివేకానంద అడుగుజాడల్లో నడవాలని నడవాలని కోరారు. దేశ ప్రతిష్టతను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి వివేకానందుడని ఆయన బోధనలు నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, వార్డు సభ్యులు ఎండీ ఇమ్రాన్, అనంగల్ల జగన్నాదం, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ సలాం, నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, వెదిరే రమణారెడ్డి, ఎన్నుదుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# చింతలు తీర్చే స్వామికి చింతచెట్లే ఆధారం

**▶▶ 200 సంవత్సరాల చరిత్ర గల దేవాలయం ▶▶ ప్రతి ఏటా చింతచెట్ల ఆదాయంతో నామమాత్రంగా సాగుతున్న జాతర ▶▶ సంజీవపురం(చింతల్)లో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పరిస్థితి**





కొందుర్గు, మేజర్ న్యూస్(జనవరి 12): దాదాపు 200 సంవత్సరాల క్రితం ఆ దేవాలయాన్ని నిర్మించారు... దేవాలయానికి ఆదాయాన్ని సమకూర్చేందుకు గాను 23.18 ఎకరాల భూమి, 24 చింత చెట్లను చించోడ్ దొరలు ఇచ్చారు... ఆనాటి కాలంలో స్వామి వారి జాతర వైభవంగా సాగేది... నేడు చింతచెట్ల ఆదాయంతో నామ మాత్రంగా సాగుతుంది...భక్తుల చింతలు తీర్చే స్వామికి ప్రస్తుతం చింతచెట్లే ఆధారం అయ్యాయి... ఇదీ కొందుర్గు మండలం వెంకిర్యాల గ్రామ పంచాయితీ శివారులో ఉన్న సంజీవపురం (చింతల్)లో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పరిస్థితి.

దేవాలయ చరిత్ర...

దాదాపు 200 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి చింతల్‌లో ఉన్న పొలంలో గుంటుక కట్టి రొప్పుతున్నాడు. ఆ సమయంలో కొద్దిగా వెళ్లాక ఒక గుండు తేలింది. దానిపై నుంచి గుంటుక వెళ్లక పోవడంతో ఆ వ్యక్తి దానిని తీశాడు. గుంటుక బరువుగా ఉంటుందని ఆ గుండును గుంటుక పై పెట్టుకొని సాయంత్రం వరకు పొలాన్ని రొప్పాడు. చివరకు ఇంటికి వెళ్లే సమయంలో దానిని పొలం గట్టుమీద పెట్టి వెళ్లాడు. మరుసటి రోజు యధావిధిగా వచ్చి పొలాన్ని రొప్పడం ప్రారంభించాడు. అతను గుంటకు మీద పెట్టిన గుండు కోసం వెతకగా తాను పెట్టిన స్థలంలో కాకుండా అది ఎక్కడ అయితే తనకు దొరికిందో అక్కడే ఉండడంతో ఆశ్యర్యపోయాడు. ఆ రోజు కూడా ఆ గుండును గుంటుక మీద పెట్టుకొని పొలాన్ని రొప్పాడు. సాయంత్రం ఇంటికి వెళ్లే సమయంలో గుండును వేరే చోట పెట్టాడు. మరుసటి రోజు ఉదయం వచ్చి చూడగా ఆ గుండు తాను పెట్టిన స్థలంలో కాకుండా తనకు దొరికిన స్థలంలోనే ఉండడంతో ఆ వ్యక్తి ఆయోమయానికి గురయ్యాడు. తనకు గత రెండు రోజులుగా జరిగిన విషయాన్ని గ్రామస్థులకు వివరించాడు. ఆ గుండుకు ఏదో మహాత్తు ఉందని గ్రామస్థులు భావించారు. ఎక్కడ అయితే ఆ గుండు దొరికిందో, అక్కడే దానిని పెట్టి పూజలు చేయడం ప్రారంభించారు. అక్కడే గుడి నిర్మించాలని గ్రామస్థులు నిర్ణయించారు. అప్పట్లో పరిపాలన కొనసాగిస్తున్న చించోడ్ దొరలకు ఈ విషయం తెలుపడంతో వారు స్వామి వారికి దేవాలయాన్ని నిర్మింపజేశారు. ప్రతయేటా సంక్రాంతి పండుగ సమయంలో వైభవంగా జాతరను నిర్వహించేవారు. భవిష్యత్తులో దేవాలయానికి ఆదాయాన్ని సమకూర్చేందుకు గాను చించోడ్ దొరలు 23.18 ఎకరాల పొలాన్ని, 24 చింతచెట్లను విరాళంగా ఇచ్చారు. పదెకరాల్లో చింతచెట్లు, దేవాలయం ఉంది. కాలక్రమంలో ఈ దేవాలయానికి ఆదాయం తగ్గిపొవడంతో, జాతరను







నామమాత్రంగానే ప్రతియేటా కొనసాగిస్తున్నారు.

దేవాదాయ శాఖ ఆధీనంలోకి...

1991లో ఈ దేవాలయం దేవాదాయ శాఖ ఆధీనంలోకి వెళ్లడంతో, కమిటీల పాలన ప్రారంభమయ్యింది. ఆలయ ధర్మకర్తలుగా విశ్వనాథ్‌పూర్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి, పద్మారెడ్డి, మాసిరెడ్డిలు వ్యవహరించారు. ఇలా 1998 వరకు కమిటీల పాలన సాగింది. ఆ తరువాత కమిటీలను వేయకపోవడంతో, దేవాలయ అభివృద్ధి ఆగిపోయింది. చివరకు దేవుడి జాతరకు 24 చింతచెట్ల ఆదాయమే దిక్కయింది. మూల విగ్రహం పగుళ్లు రావడంతో వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని చేయించారు. దేవాలయం శిథిలావస్థకు చేరుకొవడం, మూల విగ్రహాం పగుళ్లు రావడంతో, నూతన దేవాలయం నిర్మించాలని వెంకిర్యాల, విశ్వనాథ్‌పూర్ గ్రామాల ప్రజలు భావించారు. అందుకు అనుగుణంగా దేవాలయ కమిటిని పునరుద్ధరించారు. మార్చి 9, 2012న పాత దేవాలయం పక్కనే నూతన దేవాయాన్ని నిర్మించారు. దేవాలయం ఆవరణలో అసంపూర్తిగా ఉన్న షెడ్‌లను పూర్తి చేయాలని, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి పూర్వవైభవం తీసుకురావాలని కొందుర్గు మండల వాసులు కోరుతున్నారు.

స్వామి వారి బ్రహోత్సవాలు(జాతర) సాగేదిలా....

శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి బ్రహోత్సవాలు (జాతర)ఈ నెల 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తారు. 14 బుధవారం (భోగి) ఉదయం 5 గంటలకు సుప్రభాతం, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, 8 గంటలకు స్వామి వారికి, అమ్మవార్లకు అభిషేకం, వినాయక పూజ, నవగ్రహ పూజ, ధ్వజారోహణము, గణపతి హోమము, నవగ్రహా హోమము, సాయంత్రం 4 గంటలకు బండ్లు (శకటోత్సవము) తిరగుట, రాత్రికి భజన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. 15న గురువారం (మకర సంక్రాంతి) స్వామి వారికి అభిషేకం, భజన కార్యక్రమం, 16 శుక్రవారం (కనుమ) ఉదయం 5.30 కి రథోత్సవం, అనంతరం స్వామి వారికి అబృత స్నానం, పల్లకి సేవ, సాయంత్రం దేవాలయం ఆవరణలో ఉన్న మైసమ్మ దేవతకు బండ్లు, బోనాలు తిరుగును, 17 శనివారం దయం 5 గంటలకు సుప్రభాతం, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, 8 గంటలకు స్వామి వారికి, అమ్మవార్లకు అభిషేకం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు స్వామి వారి కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన





కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలకు (జాతర) వెంకిర్యాల, లక్ష్మీదేవునిపల్లి, విశ్వనాథ్‌పూర్ గ్రామాల ప్రజలతో పాటు కొందుర్గు, గంగన్నగూడ, చెర్కుపల్లి, తంగళ్లపల్లి, తిర్మన్‌దేవునిపల్లి, ఆగిర్యాల, పాత ఆగిర్యాల, నవాబ్‌పేట మండల పరిధిలోని కొల్లూరు, చౌదూర్, నవాబ్‌పేట, జిల్లేడ్–చౌదరిగూడ మండల పరిధిలోని కాస్లాబాద్, రావిర్యాల, ఎదిర, ముష్టిపల్లి, జాకారం, గుంజల్‌పహాడ్, గుర్రంపల్లి, ఇంద్రానగర్, చౌదరిగూడెం గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హజరవుతారు.

ఎమ్మెల్యే గారూ... నిధులు మంజూరుచేయించి, దేవాలయాన్ని అభివృద్ధి చేయండి

వెంకిర్యాల శివారులో ఉన్న సంజీవపురం లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిధులు మంజూరు చేయించి, దేవాలయాన్ని అభివృద్ధి చేయించాలని వెంకిర్యాల, లక్ష్మీదేవునిపల్లి, విశ్వనాథ్‌పూర్ గ్రామాల ప్రజలతోపాటు కొందుర్గు మండల వాసులు కోరుతున్నారు. దేవాలయం ఆవరణలో సీసీ రోడ్లను వేయించాలని, భక్తులు ఉండేందుకు గదులను నిర్మించాలని, దేవాలయం ఆవరణలో భక్తులు స్నానాలు చేసేందుకు, కోనేరును ఏర్పాటు చేయించాలని, ఎంతో చరిత్ర ఉన్న దేవాలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

## దేవుడి భూములను కౌలుకు ఇస్తున్నాం

**–రాజమోని రాఘవేందర్‌గౌడ్, దేవాలయ కమిటి చైర్మెన్**



దేవాలయానికి 23.18 ఎకరాల భూమి ఉంది. ఇందులో 12 ఎకరాల పొలం సాగవుతుంది. ఈ భూములను కౌలుకు ఇచ్చి వచ్చే ఆదాయాన్ని దేవాలయ అభివృద్ధి కోసం ఉపయోగిస్తున్నాం. చింత చెట్లను రెండు సంవత్సరాలకొకసారి వేలం వేస్తున్నాం. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సమయంలో స్వామి వారి బ్రహోత్సవాలను (జాతరను) నిర్వహిస్తున్నాం. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తే, దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

**ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి: చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**




బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 11): మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధి బడంగ్ పేట్ డివిజన్‌లోని గ్రీన్ రిచ్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో చవాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మాట్లాడుతూ...ప్రస్తుత జీవన విధానం, మారుతున్న ఆహార అలవాట్ల నేపథ్యంలో ప్రతి ఒక్కరు సంవత్సరానికి కనీసం ఒక్కసారైనా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని సూచించారు. వాయు, నీటి కాలుష్యం కారణంగా డయాబెటీస్, క్యాన్సర్ వంటి వ్యాధులు పెరుగుతున్నాయని, వాటిని ముందస్తుగా గుర్తించి ప్రారంభ దశలోనే చికిత్స తీసుకుంటే ప్రమాదాల నుంచి బయటపడవచ్చని తెలిపారు. అలాగే ఆరోగ్యవంతమైన జీవనానికి ప్రతిరోజూ వ్యాయామం, క్రీడలు వంటి శారీరక కార్యకలాపాలు అలవాటు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉంటే కుటుంబం, సమాజం రెండూ సురక్షితంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చవాన్ హాస్పిటల్ డైరెక్టర్లు డా. ఉదయ్ చవాన్, డా. వినయ్ చవాన్, కాలనీ అధ్యక్షుడు రమాకాంత్, మోహన్ కృష్ణ, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## నేటి యువతకు స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం

**రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి**






తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 12 ) :నేటి యువతరానికి స్వామి వివేకానందుని జీవితం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. సోమవారం తొర్రూర్ డివిజన్ పరిధిలోని స్వామి వివేకానంద చౌరస్తాలో మాజీ కౌన్సిలర్ కోశికె ఐలయ్య ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్ రెడ్డి రాంరెడ్డి హాజరై వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాం రెడ్డి మాట్లాడుతూ భారతదేశపు వేదాంత, యోగా తత్వాలను ప్రపంచానికి పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించి, భారతీయ సంస్కృతి, హిందూమత ఖ్యాతిని పెంచారన్నారు. యువతకు స్ఫూర్తినిచ్చే నాయకుడు, ఆత్మవిశ్వాసం, దేశభక్తిని బోధించిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి ,సామ భీం రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, మేతరు దర్శన్,రేవల్లే యాదగిరి, రాగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సమస్య ...

### – ముందుకు సాగని ఇండ్లు ... పట్టించుకోని పాలకులు , అధికారులు – మండలంలో ఇసుక పాయింటులు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నిస్తున్న లబ్ధిదారులు – నోరు విప్పని అధికారులు



పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 12): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పెద్దేముల్ మండలంలో ఇసుక కరువై ఇండ్లు మందుకు సాగడం లేదు. ఈ విషయాన్ని రెవెన్యూ , మండల పరిషత్, హౌజింగ్ అధికారులకు అడగిన తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పెద్దేముల్ మండలంలోని 38 గ్రామ పంచాయతీలకు సుమారు 1045 ఇందిరమ్మ ఇండ్లు మంజు రయ్యాయని, 407 ఇండ్లు ప్రోగేస్, 95 ఇండ్లు ఆర్యల్, 28 ఇండ్లు స్లాబ్‌లో , ఒక్క ఇల్లు పూర్తి అయిందని పెద్దేముల్ మండల ఇన్‌చార్జీ హౌజంగ్ ఏఈ రహీం తెలియచేశారు. ప్రభుత్వం ఇండ్లు లేని ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజురు చేస్తే ఇసుక లేనిది ఏలా కట్టుకోవాలని పలు గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. మార్కెట్లో టన్ను ఇసుక రూ. 2400 నుండి రూ. 2500ల వరకు విక్రయాలు జరుగితే ఏలా కొనాలని మండి పడుతున్నారు. మండలంలో ఇసుక అనుమతులు ఇవ్వాలని రెవెన్యూ, మైన్స్ అధికారులను అడుగుతే ఇసుక పాయింటులు లేవని చెబుతున్నారని, ఇదే పెద్దేముల్ మండలంలో ఇసుకను దళారులు తీసుకోని విక్రయాలు చేస్తున్నారని పలు గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అంటున్నారు. మార్కెట్లో ఇసుక ఖరీదు చేయలేక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు నిలపివేయడం జరుగుతుందని అంటున్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజురు సమయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దారులకు ఇసుక అనుమతులతో పాటు సకాలంలో ఇందిరమ్మ బిల్లులు ఇస్తామని చెప్పిన పాలకులు, అధికారులు, ఇప్పుడు ఇసుక అనుమతులు ఎందుకు పట్టించుకోవడం లేదని అంటున్నారు.

పెద్దేముల్ మండలంలో ఇసుక పాయింట్ ఉందా లేదా ? పెద్దేముల్ మండలంలో ఇసుక పాయింట్ ఉందా లేదా అని ఇందిరమ్మ లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇసుక పాయింట్ ఉంటే ఎందుకు ఇసుక అనుమతులు ఇవ్వడం లేదని, ఇసుక పాయింట్ లేకుంటే తాండూరు, యాలాల మండలంలో ఎందుకు అనుమతులు ఇవ్వడం లేదని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇసుక పర్మీషన్ ఇవ్వకుంటే ఏలా ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో పూర్తి చేయాలని అంటున్నారు. ప్రతి నిత్యం పెద్దేముల్ మండలంలో పదుల సంఖ్యలో అక్రమ ఇసుక ట్రాక్టర్‌లు ఎక్కడి నుండి ఇసుకను రాత్రి సమయంలో తరలిస్తున్నారని, వారికి ఎక్కడి నుండి ఇసుక వస్తుందని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నరు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక అనుమతులు ఇవ్వాలని పలు గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కోరుతున్నారు.

## సంక్రాంతి పల్లె సంస్కృతికి ప్రతీకగా ముగ్గుల పోటీలు

★ పూడూర్– కిష్టాపూర్ డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఘన నిర్వహణ



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 12)ః సంక్రాంతి పండగ సంబరాల్లో భాగంగా పూడూర్ కిష్టాపూర్ డివిజన్‌లో ముగ్గుల పోటీలను భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ బీజేపీ సీనియర్ నాయకుడు రామ్మన్న గారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సంక్రాంతి పండగను పురస్కరించుకుని పూడూర్ గ్రామానికి చెందిన మహిళలు భారీ ఎత్తున ముగ్గుల పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. పాల్గొన్న మహిళలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొని, సంక్రాంతి పండగ పల్లెల జీవన విధానం, రైతుల సంస్కృతి?సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని అన్నారు. సమాజంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మార్పు రావాలనే ఆశయంతో మంచి సందేశాలు ఇచ్చేలా మహిళలు ముగ్గులు వేయడం ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరినీ అభినందిస్తూ, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, సీనియర్ నాయకులు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, బచ్చు కృష్ణ ప్రియ, పద్మాక్షి, వంశీధర్ రెడ్డి, అవినాష్ చారి, జాకట బాబు రాజు, కేశవ రెడ్డి పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు నడువాలి

### – గాజీపూర్, మారేపల్లి, గోట్లపల్లి, ఖాణాపూర్ గ్రామాలల్లో – ఘనంగా వివవేకానంద జయంతి వేడుకలు







పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 12): సమాజంలో యువత స్వామి వివేకానందుడి స్ఫూర్తితో మందుకు నడువాలని పలు గ్రామాలల్లో సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, యువజన సంఘం సభ్యులు అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలంలోని గాజీపూర్, ఖాణాపూర్. గోట్లపల్లి, మారేపల్లి. జనగాం, పెద్దేముల్, మంబాపూర్‌తో పాటు పలు గ్రామాలల్లో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వామి వివేకానందుడు దేశానికి ఆదర్శ పాయుడన్నారు. సమాజంలో యువత వివేకానుందుడి స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. దేశ జనాబాలో యువత 65శాతం ఉన్నారని, గ్రామ అభివృద్ధికి యువత ఎంతో ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్, మాజీ సర్పంచ్, యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి భూమిని కాపాడిన హైడ్రా...

**రాంపల్లి గ్రామంలో 4.01 ఎకరాల భూమి చుట్టూ ఫెన్సింగ్**

కీసర, మేజర్ న్యూస్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం రాంపల్లి గ్రామం, సర్వే నంబర్ 388లోని జలమండలికి కేటాయించిన 4.01 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ఈ భూమి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) అవసరాల నిమిత్తం ప్రభుత్వం కేటాయించినదిగా అధికారులు స్పష్టం చేశారు. జలమండలి అవసరాల మేరకు భూమిని స్వాధీనం చేసుకునే క్రమంలో స్థానికంగా ఆ భూమిని సాగు చేసుకున్న రైతుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవడంతో ప్రహరీ నిర్మాణానికి ఆటంకాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో జలమండలి అధికారులు హైడ్రా సహకారం కోరారు. అనంతరం హైడ్రా సంబంధిత శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టింది. పరిశీలన అనంతరం ఈ భూమి పూర్తిగా జలమండలికే చెందిన ప్రభుత్వ భూమిగా నిర్ధారణ కావడంతో, శనివారం రోజున 4.01 ఎకరాల భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అలాగే ఇది జలమండలికి చెందిన భూమి అని స్పష్టంగా తెలియజేస్తూ హైడ్రా బోర్డులను కూడా అక్కడ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హైడ్రా, జలమండలి, పోలీస్ శాఖలతో పాటు రెవెన్యూ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని పరిస్థితిని పర్యవేక్షించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా అక్రమాలకు తావు లేకుండా కఠిన చర్యలు కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# దేశం గర్వించదగిన మహానుభావుడు స్వామి వివేకానంద

### ★ యువతకు స్ఫూర్తి, భారత సంస్కృతికి ప్రపంచ స్థాయి గుర్తింపు




మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 12)ః మేడ్చల్ ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల్లో స్వామి వివేకానంద 163వ జయంతిని ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ, భారతదేశ కీర్తి, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచ నలుమూలలకు చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. యువతను జాగృతం చేసి, దేశాభివృద్ధి పథంలో నడిపించిన ఆయన ఆలోచనలు నేటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.

నూతనకల్:

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ వార్డు కార్యాలయంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తితో ముందుకు సాగాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమాన్ని వివేకానంద స్వామి సంఘం అధ్యక్షులు రమేష్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డబ్బిల్‌పూర్ పీఏసీ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు యూనిస్ పాషా, దొంగల మహేందర్ రెడ్డి, కురుమ ఆంజనేయులు, సీహెచ్ గణేష్, కే. రమేష్, అంకుల్ అశోక్ గౌడ్, షాహిన్ పాషా, బాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లంపేట:

ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎల్లంపేట మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు, యువమోర్చా మాజీ అధ్యక్షులు, మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు, ప్రస్తుత కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి విక్రం రెడ్డి హాజరయ్యారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట జగన్ గౌడ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి కంచుగంట మహేష్, దాది ప్రకాష్ ముదిరాజ్, పోచయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొని స్వామి వివేకానందకు ఘన నివాళులు అర్పించారు.

## యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

★ ఆరుట్ల సర్పంచ్ మానుపాటి శోభ కుమార్ ★ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజు



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 12) : స్వామి వివేకానందుని నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ మానుపాటి శోభ కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజు అన్నారు. సోమవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో స్వామి వివేకానందుని జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామి వివేకానందుని యువత స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని, ఆయన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. హిందూ మతం గొప్పదని చాటిచెప్పినా గొప్ప వ్యక్తి అని అన్నారు. మరణించినా కూడా ఆయన భావాలు ఆయన ఆలోచనలు మన అందరిని మేలుకొలుపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్, జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు నూతనగంటి శేఖర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాష, నాయకులు చిందం జంగయ్య, పున్నం రాయు, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులు గా ఎన్నికైన, ఓడినా వారి వారి ఎన్నికల ఖర్చులు సమర్పించండి..: స్థానిక ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జనవరి:12): మండల పరిధిలోని అన్ని గ్రామాల లో సర్పంచ్ లకు 58 మందిపోటిచేయగా ఇప్పటికీ 48 మంది ఎన్నికలలో ఖర్చు లెక్కలు సమర్పించారు అని ఆయన తెలిపారు. మిగతావారు రేపు స్థానిక ఎం పి డి ఓ. కార్యాలయంలో సమర్పించాలని ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ అవకాశం రేపే ఆఖరు రోజు అని ఆయన తెలిపారు.



# ఘనంగా స్వామి వివేకానంద 164వ జయంతి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 12) లేవండి మేల్కొనండి గమ్యం చేరే వరకు విశ్రమించకండి అంటూ యువతను జాగ్రత్తపరిచిన స్వామి వివేకానంద 164 వ జయంతిని కందుకూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని కొత్తగూడ చౌరస్తాలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలిమినేటి వినోద్ గౌడ్, పసులకాడి చెన్న కృష్ణ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలను పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పల్లె కృష్ణ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, స్థానిక సర్పంచ్ బొక్క సువర్ణ అంజిరెడ్డిలు పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని,వివేకానంద ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బొక్క



సత్యనారాయణ రెడ్డి, ఉపసర్పంచ్ ముచ్చర్ల రవీందర్, నాయకులు కృష్ణ గౌడ్, బొక్క దయాకర్ రెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి, సామ అరవింద్ రెడ్డి, మర్రి శేఖర్ రెడ్డి, మర్రి సుఖేందర్రెడ్డి, సాద ప్రవీణ్ రెడ్డి, మక్తాల జగదీష్, మండల రవీందర్, ఎలిమినేటి వెంకటేష్ గౌడ్, బాలరాజ్ గౌడ్, మెరుగు కిరణ్, రావిచెట్టు పరమేష్, తాళ్ల సాయికుమార్, వార్డు సభ్యులు తాళ్ల బాలేష్ ముదిరాజ్, తల్లోజు వెంకటాచారి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

దెబ్బడగూడలో స్వామి వివేకానంద 164 వ జయంతిని పురస్కరించుకొని సోమవారం కొంతం జంగారెడ్డి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు, యువకులు, ఏబీవీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి వివేకానందుడు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 12) దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి వివేకానందుడు అని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి చెప్పారు. సోమవారం వివేకానందుని 164వ జయంతి వేడుకలను పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతకు దిక్సూచి అయిన వివేకానంద కుల,మత, వివక్ష లేని, విద్యావంతులైన యువతతో కూడిన బలమైన భారతం కావాలని కలలు కన్నారని ఆయన వివరించారు. వివేకానంద కన్న కలలను నిజం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత కు ఆదర్శం స్వామి వివేకానంద అని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఆయన అడుగుజాడలలో నడవాలని కోరారు. కార్యక్రమాలలో బిజెపి, ఏబీవీపీ, నాయకులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న 209వ జయంతి వేడుకలు

**సామాజిక సేవకు వడ్డెర సంఘం చేసిన కృషి ప్రశంసనీయం: చిగిరింత నరసింహారెడ్డి**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 11): బాలాపూర్ డివిజన్లో వడ్డెర సంఘం వడ్డె ఓబన్న 209వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధి బాలాపూర్ డివిజన్‌లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 209వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చిగిరింత నరసింహారెడ్డి మాట్లాడుతూ...వడ్డే ఓబన్న చేసిన సామాజిక సేవ, సమాజాభివృద్ధికి ఆయన చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శమని అన్నారు. వడ్డెర సంఘం విద్య, ఉపాధి, సామాజిక చైతన్య రంగాల్లో చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అన్ని వర్గాల సమన్వయంతోనే సమాజ ప్రగతి సాధ్యమని, పేదల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, తూళ్ళ నరహరి, నీరుడు శ్రీరాములు, గండికోట యాదయ్య, వరికుప్పల నర్సింహా, వరికుప్పల నాగులు, శ్రీను, శివ కుమార్, గుర్రం నరసింహ, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు. వడ్డెర సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వడ్డే ఓబన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద



జల్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 12):ధర్మాన్ని సన్మార్గంలో నడిపి యువతకి స్ఫూర్తిదాతగా నిలిచిన మహనీయుడు స్వామి వివేకానంద అని జిహెచ్ఎంసి జల్ పల్లి డివిజన్ డిప్యూటీ కమిషనర్ వెంకట్రామ్, యువ నాయకులు ఈరంకి విశ్వనాథ్ గౌడ్, లిక్కి విజయేందర్ రెడ్డి అన్నారు.మామిడిపల్లి స్వామి వివేకానంద చౌరస్తాలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలోవివేకానంద స్వామి విగ్రహానికి పూల మాలలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివేకానందుడు యువతను మేల్కొల్పి సన్మార్గంలో నడిపించిన మహనీయుడని తెలిపారు. ఆయన బోధనలతో జాతీయ సమైక్యత, మత సామరస్యాన్ని పెంపొందించారని తెలిపారు. యువతలోని మేధాశక్తిని వెలికి తీయడానికి, సమాజ హితం కోసం ముందుకు నడిపించడానికి వివేకానందుని జీవితాన్ని చదవాలన్నారు. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ప్రపంచం మొత్తం విరాజిల్లేలా వివేకానందుని బోధనలు అవసరపడ్డాయని, ఆయన స్ఫూర్తితో దేశం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోట్ల ప్రసాద్, రాఘవేందర్, కృష్ణ యాదవ్, భాస్కర్, ప్రవీణ్, విగ్నేష్, కార్తీక్, శ్రీకాంత్, చందు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ వార్డుల తుది ఓటర్ల జాబితా విడుదల



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 12) రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆమనగల్లు మున్సిపాలిటీ వార్డుల తుది ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు కమిషనర్ శంకర్ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన సిబ్బందితో కలిసి వార్డుల జాబితాను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విడుదల చేసిన ఓటర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని వివరించారు. నేటి నుండి పోలింగ్ స్టేషన్ల వారీగా డ్రాఫ్ట్ పబ్లికేషన్, 16 వ తేదీన పోలింగ్ స్టేషన్ల వారీగా ఫైనల్ పబ్లికేషన్ చేయనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 108 వాహనం ఆకస్మిక తనిఖీ



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 12) : 108 వాహనాన్ని సోమవారం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్, మేనేజర్ రాజబాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల పనితీరును, సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. రోడ్డు యాక్సిడెంట్లు, గర్భిణులు, పాము కాటు వంటి ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనూ 108 అంబులెన్సును మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. వీరి వెంట ఈఎంటి నాగభూషణం, పైలట్ మల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు.

**యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి : కందుకూరు సిఐ కే సీతారాం**



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 12) యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సీఐ కె సీతారాం అన్నారు. మండలంలోని దన్నారంలో క్రికెట్ టోర్నమెంట్ ను ఉప సర్పంచ్ మట్ట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సర్పంచ్ మంద రమేష్, సీఐ, ఉపసర్పంచులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసాలు కలుగుతాయని క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ రంగాలలో మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మచునూరి సందీప్, చుక్క బాలకృష్ణ గౌడ్, యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 12) ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నేటి రాజకీయాలలో మహిళలకు ఆదర్శం ప్రియాంక గాంధీ అని, ఆమె ను ఆదర్శంగా తీసుకొని మహిళలు రాజకీయాలలో రాణించాలని కోరారు. కార్యక్రమంలో శంకర్ కొండ తాండ సర్పంచ్ మంగ్లీ రాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, మార్కెట్ డైరెక్టర్ వసుపుల శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి కృష్ణ, నాయకులు ప్రసాద్, శ్రీకాంత్, శేఖర్ గౌడ్, నాజర్, కుమార్, శ్రీధర్ నాయక్, ఎండి గౌస్, రహీం, రాజ్యా నాయక్, శ్రీను నాయక్, హేం జాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమం, గ్రామాభివృద్ధికి శక్తివంచన లేకుండ కృషిచేస్తాం

▶▶ గృహజ్యోతి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఇర్విన్ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు

▶▶ సంక్రాంతిని పురస్కరించుకొని గ్రామంలో రహదారుల్లో డోజర్ సహాయంతో పారిశుధ్య పనులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 12): ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడానికి పంచాయతి పాలకవర్గం శక్తివంచన లేకుండ కృషిచేస్తుందని మాడ్గుల మండలం ఇర్విన్ సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదెమోని దళపతిగౌడ్‌లు అన్నారు. పేద, ధనిక తేడా లేకుండ గతంలో ప్రతి ఇంటికి వందల రూపాయల విద్యుత్ బిల్లులు వచ్చేవని, ప్రజల ఇబ్బందులు గుర్తించి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించే పేదలందరికి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ కోట్ల రూపాయల నిధులు మంజూరుచేయడం జరుగుతున్నట్లు చెప్పారు. ప్రజారోగ్యాన్ని కాంక్షించి గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి , విద్యుత్ వంటి మౌళిక వసతుల కల్పనలో పంచాయతి పాలకవర్గసభ్యులంతా అంకితభావంతో పనిచేయడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాపాలనలో దరకాస్తు చేస్తున్న గ్రామానికి చెందిన పలువురు పేదలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన గృహజ్యోతి ధృవపత్రాలను పాలకవర్గసభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి సర్పంచ్ , ఉపసర్పంచ్‌లు అందజేశారు. అదేవిధంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డోజర్ సహాయంతో గ్రామంలోని రహదారులను శుభ్రం చేయించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డుభ్యులు పల్లేటి రాములు, బావండ్లపల్లి నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య, బావాజీ ఎల్లయ్య, సయ్యద్ గఫూర్, ఎనమల రంగయ్య, సయ్యద్ సలీం, మామిడి గణేష్, విద్యుత్ ఉద్యోగులు పందుల సోమయ్యగౌడ్, గృహజ్యోతి పథకం లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : పెద్దేముల్ ఎస్ఐ శంకర్








పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 12): ఓ సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని పెద్దేముల్ ఎస్ఐ శంకర్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల చైతన్యనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు గ్రామానికి ఎంతో ముఖ్యం అన్నారు. ఓ సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. సీసీ కెమెరాలు గ్రామాలల్లో ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామంలో ఏలాంటి గొడవలు జరిగిన, అనుమానితులు గ్రామానికి వచ్చిన , కొత్త వారు గ్రామాలల్లో పర్యటించిన సీసీ కెమెరాలతో సులువుగ గుర్తించ వచ్చన్నారు. ప్రతి గ్రామంలో తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చైతన్యనగర్ వాసులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం తప్పకుండా ఉంటుందన్నారు.గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం తప్పకుండా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బికెఆర్ దంపతుల పట్ల అభిమానం చాటుకున్న గ్రామస్థులు

★కొల్కులపల్లి గ్రామాభివృద్ధికి సర్పంచ్, ఏఎంసి మాజీ చైర్మన్ సేవలను కొనియాడుతూ సత్కరించిన నాయకులు చిలుకరాజు సాయి, బుర్రి కరుణాకర్‌లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 12):మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామపంచాయతి అభివృద్ధికి అహర్నిషలు కృషిచేస్తూ ప్రజలకు మేలు చేస్తున్నారని కొనియాడుతూ రెండో పర్యాయం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన భట్టు అనురాధరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి సభ్యులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలను గ్రామనాయకులు ఘనంగా సత్కరించారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన చిలుకరాజు సాయి, కాంగ్రెస్ నాయకులు బుర్రి కరుణాకర్, యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్‌లు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి బికెఆర్ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి వెంకటేశ్వరస్వామి డైరీని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్కులపల్లి గ్రామ అభివృద్ధితో పాటు గ్రామస్థుల కొరకు శిథిలావస్థలో ఉన్న దేవాలయాలను సర్పంచ్‌గా భట్టు అనురాధరెడ్డి, ఎంపిటిసిగా భట్టు కిషన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక చొరవచూపి పునఃనిర్మాణానికి కృషిచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి వారు చేస్తున్న కృషి శాశ్వతంగా నిలిచిపోతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొల్కులపల్లి గ్రామస్థులతో పాటు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 'ది వాయిస్ ఆఫ్ డా.కేజే యేసుదాసు' వైఎస్‌రామకృష్ణ!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ది వాయిస్ ఆఫ్ డా.కేజే యేసుదాసు గా గాయకుడు వైఎస్ రామకృష్ణను అభివర్ణించారు సీనియర్ గాయకుడు రామసుబ్రహ్మణ్యం శ్రీధరం . కురిసెను హృదయంలో త ఏనేజల్లులు!–శీర్షికన సుబ్బు మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరిని త్యాగరాయగానసభలో నిర్వహించారు. డా.వంశీరామరాజు డా.వినోద్‌బాబు,వడ్లకొండ వెంకట్రావ్, డా.బి.సుబ్బారావు,ఎం. వెంకటేశ్వరరావు , డా.సురేఖామూర్తి తదితరులు అతిథులుగా హాజరై గాయనీ గాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాయకుడు వైయస్ రామకృష్ణ దంపతులను ఆత్మీయంగా సత్కరించారు. డా.కేజే యేసుదాసు పుట్టినరోజును పురస్కరించుకుని ఈ వేడుక జరిగింది.సుమారు 20మంది గాయనీ గాయకులు పాటలను పాడి అలరించారు. శారదారాజ, క్రిష్ణవేణి స్వరకళ్యాణి, జయలలిత,కే.సులక్షణ,శారద,శేషుకుమార్, డా.రవీంద్రనాథ్ ఆచార్య, రవి, రామకృష్ణ, భానుకిరణ్, అరుణ్‌కుమార్,జయంత్, నితిన్,బాలమురళి, రాఘవన్,కిరణ్‌కుమార్, శ్రీనివాస్ –తదితరులు పాటలను పాడారు. తెలుగు,హిందీపాటల గాయకుడు రామసుబ్రహ్మణ్యం 'సుబ్బు మ్యూజిక్ అకాడమీ'ని ఏర్పాటు చేసి ఔత్సాహిక గాయనీ గాయకులకు ఓ వేదికను అందించి సినీసంగీతానికి తనదైన సేవను అందిస్తున్నారని, గాయనీగాయకులను ఆదరిస్తున్నారని కోరారు. వైఎస్ రామకృష్ణ తన మధుర కంఠంతో గాయనీ గాయకులకు మార్గదర్శిగా నిలుస్తున్నారని డా.వంశీరామరాజు వైఎస్‌ను అభినందించారు.

## 'జై తెలుగు రాజ్యం' క్యాలెండర్ ఆవిష్కరణ!: గోపరాజు రవి




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలుగు రాజ్యం కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్.రవికుమార్ ఆధ్వర్యంలో 'జై తెలుగు రాజ్యం' క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.సంస్థ కార్యాలయంలో ఈ వేడుక జరిగింది.గోపరాజు పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని తన కాలేజీ స్నేహితులతో కలసి గోపరాజు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డీటీ రామారావు,మురళీకృష్ణ, వెంకటేశ్, ఐలేష్, రఘు,శర్మ, గణేష్, దేవేందర్(శ్రీవివేకానంద కాలేజీ –విద్యానగర్)లు పాల్గొన్నారు. కళాకారులకు వేదికగా తమ సంస్థ పనిచేస్తుందని వరుసగా ఏడోసంవత్సరం క్యాలెండర్‌ను ప్రకటించామన్నారు. మద్యం, సిగరెట్టు డ్రగ్స్ గంజాయి ఆరోగ్యానికి హానికరము అనే నినాదం పాటు నీరు , సమయం వృథాచేయకండి అనే నినాదాన్ని క్యాలెండర్‌లో వేసి ఆరోగ్యకరమైన 2 తెలుగు రాష్ట్రాలు వర్థిల్లాలని కోరుతున్నామని గోపరాజు కోరారు. ఆంధ్రమాతను, తెలంగాణ తల్లిని ఇద్దరినీ తెలుగు వారంతా గౌరవించి, పూజించి ,స్ఫూర్తి పొందాలని తమ ఆకాంక్ష అన్నారు. ఎందరో మహానుభావులు పుట్టిన తెలుగు నేలకు ఎప్పుడు జయాలే కలగాలని గోపరాజురవి కోరారు. సమాజసేవతో పాటు కళలను ఆరాధిస్తున్న. ప్రోత్సహిస్తున్న రవిని మిత్రులు అభినందించారు. రాజకీయాల పట్ల మక్కువ ఉన్న రవి ఆ రంగంలోకూడా విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

# సంక్రాంతి సంబరాలు!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : పల్లవి చరణ్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో సినీగీతాల విభావరి త్యాగరాయగానసభలో జరిగింది.గాయని భాగ్యలక్ష్మిని ఈ కార్యక్రమంలో సత్కరించారు.' బెస్ట్ సింగర్' అవార్డును ఆమెకు అందించారు. తన ప్రతిభతో ఎదుగుతూ, ఎదిగినంత కాలం ఒదిగి ఉండే స్వభావం భాగ్యలక్ష్మి గాయనిదని ప్రముఖ సమాజసేవకురాలు పి.అంజని పేర్కొన్నారు. పల్లవి చరణ్ సంస్థ ప్రతినిధులను అంజని అభినందించారు.అనురాధ,సరస్వతి,కళ్యాణి శ్రీనివాస్,భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, మురళి,వెంకటేశ్,వినయ్, సుబ్రహ్మణ్యం–పాటలను పాడారు.అంజనీకుమారి, స్వాతి చౌదరి అతిథులుగా హాజరయ్యారు. పల్లవి చరణ్ సంస్థ అధినేత రమణారెడ్డి ఈ వేడుకను త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు.

## భౌరంపేట్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**డివిజన్ నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి యువతకు స్ఫూర్తి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 295 డివిజన్ భౌరంపేట్‌లో జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఘన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక డివిజన్ నాయకులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, దేశభక్తి నింపిన మహానుభావుడు అని, "లేచి నిలబడండి లక్ష్యాన్ని చేరే వరకు అగకండి" అన్న ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. అలాగే, విద్య కేవలం పుస్తకాలలోని జ్ఞానం మాత్రమే కాదని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తిగా ఉన్నదని ఆయన బోధించారని అన్నారు. కార్యక్రమంలో భౌరంపేట్ పిఏసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నాయకులు మిద్దెల యాదిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పీసరి కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.